

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టై ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036,9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 156 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 30 మే 2025 | వెల : 2-00

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్




## బంగ్లాదేశ్‌లో ఎన్నికలు?

- డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీలు డిమాండ్
- ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై స్థానికంగా ఒత్తిడి



## మోదీ జీ.. ఎవరి సత్తా ఏంటో ఎన్నికల్లో చూస్కుందాం

- రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో అనేది తేలుతుందని మోదీకి సవాల్
- పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ



## బెంగాల్‌లో నిర్మమత సర్కార్

- మోదీ మండిపాటు
- ప్రస్తుతం రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోంది
- ముర్షిదాబాద్, మాల్డాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనం

### పౌరుషాల గడ్డపై పసుపు జెండా

## రెపరెపలాడుతోంది

- దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నా
- 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం
- 94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం
- ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ.
- తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్



స్వర్ణసాగరం కడప

దేవుని కడపలో మహానాడు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నానని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. మహానాడు బహిరంగ సభలో తన ప్రసంగంతో పార్టీ శ్రేణుల్లో ఉత్తేజం నింపారు. "తిరుమల తొలి గడప.. దేవుని కడప. దేవుని కడప, ఒంటిమిట్ట, అమీన్‌పీర్ దర్గా ఉన్న - మిగతా3లో

## గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా గిద్దలూరు, ఎర్రగుంట్ల




- నరసరావుపేట, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలను గ్రేడ్ 1 మున్సిపాలిటీలు
- రాష్ట్రంలో పలు నగర పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

### రేషన్ డీలర్లూ..

## నమ్మకాన్ని నిలబెట్టండి

- జూన్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీ
- కార్డుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి: డీలర్లకు మంత్రి నాదెండ్ల సూచన
- ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టాలని రేషన్ డీలర్లకు పిలుపు
- దివ్యాంగులు, వృద్ధులకు వారి ఇంటివద్దే రేషన్ అందజేత



## చిరునామా కనుగొనడంలో ఇబ్బందులకు ఇక చెక్!



- ఆధార్ తరహాలో యూనిక్ నంబర్ కేటాయింపు
- 'డిజిటల్ అడ్రస్ సిస్టమ్' తేనున్న కేంద్ర ప్రభుత్వం

# 'టీడీపీ మహానాడు అట్టర్ ఫ్లాప్'

- వైఎస్ జగన్‌ను విమర్శించడానికే మహానాడు పరిమితం
- ఏడాది పాలనలో ప్రజలకు ఏం చేశారో చెప్పుకోలేకపోయారు
- రాయలసీమ గురించి మాట్లాడే అర్హతే చంద్రబాబుకు లేదు
- రాయలసీమ ప్రాజెక్టులకు చంద్రబాబు హయాంలో గ్రహణం
- వైఎస్ఆర్, వైఎస్ జగన్ పాలనలోనే ప్రాజెక్ట్‌లకు మోక్షం
- ఎన్నికల హామీలను అమలు చేయలేని అసమర్ధ పాలన చంద్రబాబుది
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి




స్వర్ణసాగరం తాడేపల్లి

కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు అట్టర్ ఫ్లాప్‌గా మిగిలిపోయిందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ చీఫ్‌విప్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్‌ను విమర్శించడానికే మహానాడు పరిమితమైందని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రజలకు ఏం మంచి చేశారో చెప్పుకోలేని అసమర్ధ ముఖ్యమంత్రి చంద్రబాబు అని ధ్వజమెత్తారు. గత అయిదేళ్ళ పాలనలో చెప్పిన ప్రతి హామీని నెరవేర్చిన విశ్వసనీయత వైఎస్ జగన్‌దేనని అన్నారు. రాయలసీమను అన్ని విధాలుగా దగా చేసిన చంద్రబాబుకు సీమ పేరు చెప్పే అర్హతే లేదని ధ్వజమెత్తారు. మహానాడు పేరుతో కోట్ల రూపాయల చందాలను మాత్రం దండుకున్నారని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే... కడప నగరంలో తెలుగుదేశం అట్టహాసంగా నిర్వహించిన మహానాడు తమను తాము పొగుడుకునేందుకు, వైయస్ఆర్సీపీ పాలనను విమర్శించేందుకే అన్నట్లుగా నిర్వహించారు. ఏడాది కాలంలో ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో - మిగతా3లో

### కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు..

## డెలివరీలు జరగవు




- మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది.
- వాయుసేన చీఫ్ అసంతృప్తి

# బంగ్లాదేశ్‌లో ఎన్నికలు?

**న్యూ ఢిల్లీ :** పొరుగు దేశం బంగ్లాదేశ్‌లో నిరసనలు కొనసాగుతున్నాయి. ముహమ్మద్ యూనస్ సారథ్యంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై స్థానికంగా ఒత్తిడి పెంచింది. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని పలు పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు దేశ వ్యాప్తంగా నిరసన చేపడుతున్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ ఎన్నికలపై ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ స్పందించారు. ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది (2026) జూన్ మధ్య ఎప్పుడైనా ఎన్నికలు జరగొచ్చని చెప్పారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న యూనస్.. టోక్యోలో నిర్వహించిన ఓ పబ్లిక్ ర్యాలీలో ఈ మేరకు ప్రకటన చేశారు. కొన్ని సంస్కరణలు చేపడుతున్నట్లు చెప్పారు. సంస్కరణల అమలు తీరును బట్టి ఈ ఏడాది డిసెంబర్ నుంచి వచ్చే ఏడాది జూన్ మధ్యలో ఎన్నికలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. గతేడాది బంగ్లాలో రాజకీయ అస్థిరత నెలకొన్న విషయం తెలిసిందే. ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థుల ఉద్యమం హింసాత్మకంగా మారింది. వేలాది మంది నిరసనకారులు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. ప్రజా ఉద్యమానికి జడసి ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వీడారు. దీంతో రంగంలోకి దిగిన ఆర్మీ దేశాన్ని తమ చేతుల్లోకి తీసుకుంది. ఆ తర్వాత బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ అడ్వైజర్‌గా నోబెల్ బహుమతి గ్రహీత మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టారు. గతేడాది ఆగస్టు 8న ఆయన తాత్కాలిక ప్రభుత్వాధినేతగా ప్రమాణ స్వీకారం చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ దేశంలో మళ్లీ రాజకీయ సంక్షోభం రాజుకుంటున్నది. తన పదవికి రాజీనామా చేస్తానని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వ సారథి మొహమ్మద్



యూనస్ హెచ్చరించినట్లు వార్తలు వెలువడ్డాయి. ఆర్మీ చీఫ్‌కి వ్యతిరేకంగా మరో ఉద్యమాన్ని నిర్వహించాలన్న ఆలోచనతోనే యూనస్ రాజీనామా బెదిరింపులు చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణం, నిరసనల మధ్య తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేకపోతున్న కారణంగానే రాజీనామా చేయాలని యూనస్ యోచిస్తున్నట్లు విద్యార్థులు ఏర్పాటు చేసుకున్న నేషనల్ సిటిజన్ పార్టీ(ఎన్‌సీపీ) కన్వీనర్, విద్యార్థి ఉద్యమ నాయకులలో ఒకరైన నహీద్ ఇస్లామ్ బీబీసీకి తెలిపారు. డిసెంబర్ కల్లా దేశంలో ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వేలాది మంది యువజనులు, బీఎన్‌పీ కార్యకర్తలు బుధవారం ఢాకాలో ప్రదర్శన నిర్వహించారు. డిసెంబర్ కల్లా జా తీయ ఎన్నికలు జరగాలని, వెంటనే ఇందుకు సన్నాహాలు ప్రారంభించాలని బీఎన్‌పీ తాత్కాలిక చైర్మన్ తారీఖ్ రెహ్మాన్ డిమాండు చేశారు. లండన్ నుంచి వర్చువల్‌గా ఆయన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. యూనస్ ఆశీస్సులతో కొత్తగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఏర్పడిన నేషనల్ సిటిజన్ పార్టీకి వ్యతిరేకంగా తమ బలాన్ని ప్రదర్శిస్తూ వేలాది మంది విద్యార్థులు నేటి ర్యాలీలో పాల్గొన్నారు.

# 'మోదీ జీ.. ఎవరి సత్తా ఏంటో ఎన్నికల్లో చూస్కుందాం'

**కోల్‌కతా:** ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమబెంగాల్ పర్యటనలో మమతా బెనర్జీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. మమతా బెనర్జీ ప్రభుత్వం ఒక అవినీతి ప్రభుత్వమని, హింసాత్మక ప్రభుత్వమని ప్రధాని మోదీ ఘాటుగా విమర్శలు గుప్పించారు. ప్రస్తుతం పశ్చిమబెంగాల్ ప్రజలు.. మమతా బెనర్జీ ప్రభుత్వం అరాచకాలపై కన్నీళ్లు పెట్టుకుంటున్నారంటూ మోదీ వ్యాఖ్యానించారు. పశ్చిమ బెంగాల్ లో ప్రభుత్వాన్ని మార్చాల్సిన సమయం ఆసన్నమైందని కూడా ప్రజల భావనగా ఉందని మోదీ తెలిపారు. దీనికి సీఎం మమతా బెనర్జీ తనదైన శైలిలో జవాబిచ్చారు. తాను ప్రధాని మోదీ తరహాలో వ్యాఖ్యానించలేనంటూనే వచ్చే ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో తెలుస్తుందన్నారు. రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఎవరి పక్షాన ఉన్నారో అనేది తేలుతుందని మోదీకి సవాల్ విసిరారు. మోదీ వ్యాఖ్యలపై కౌంటర్ రిప్లై ఇచ్చిన మమతా.. ' ఎన్నికలు రానివ్వండి. చూద్దాం.. ఎవరి సత్తా ఏమిటో తేలుతుంది. ప్రజలు ఎవరు పక్షాన ఉన్నారో చూద్దాం. మా వెంట, మా పార్టీ వెంట రాష్ట్ర ప్రజలు ఉన్నారని నేను బలంగా నమ్ముతున్నా. ఎవరి సత్తా ఏమిటో ఎన్నికల్లో చూస్కుందాం' అని మోదీకి మమతా సవాల్ విసిరారు. ఈరోజు(గురువారం) ప్రధాని మోదీ పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని అలీపుర్ద్వార్ బహిరంగ సభలో మాట్లాడుతూ.. మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని తూర్పార బట్టారు. పశ్చిమ





బెంగాల్ ఎక్కడ చూసినా అవినీతి, అల్లర్లు, హింస ఇవే కనిపిస్తున్నాయంటూ విమర్శలు చేశారు. పశ్చిమ బెంగాల్ లో ఎన్నికలకు ఇంకా ఏడాది సమయం కూడా లేదు. వచ్చే ఏప్రిల్ నెలలో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఈ తరుణంలో ప్రధాని మోదీ పర్యటన ప్రాధాన్యత సంతరించుకుంది.

# బెంగాల్‌లో 'నిర్మమత సర్కార్'

**ఇంటర్నెట్‌డెస్క్:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీని ఉద్దేశించి ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం రాష్ట్రం వరుస సంక్షోభాలతో సతమతమవుతోందని అన్నారు. ముర్షిదాబాద్, మాల్దాలో చోటుచేసుకున్న ఘర్షణలు ఆమె ప్రభుత్వ క్రూరత్వం, ఉదాసీనతకు నిదర్శనమని ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో 'నిర్మమత (దయలేని) ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఆ రాష్ట్రంలో నిర్వహించిన ర్యాలీలో ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్రం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఇటీవల మాల్దా, ముర్షిదాబాద్, సౌత్ 24 పరగణాలు, హుగ్లీ జిల్లాల్లో నిరసనకారులు పెద్దఎత్తున ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలు ప్రధాన రహదారులు, రైల్వే ట్రాక్‌లను దిగ్బంధించారు. ఈ క్రమంలోనే పోలీసులపైనా ఆందోళనకారులు రాళ్లు రువ్వడంతో లాఠీఛార్జికి దారితీసింది. ముర్షిదాబాద్ ప్రాంతంలో పోలీసు వాహనాలకు నిప్పు పెట్టడం వంటి ఘటనలతో అక్కడ విధ్వంసానికి దారితీసింది ఈ ఘర్షణలపై కలకత్తా హైకోర్టు నియమించిన నిజనిర్ధారణ కమిటీ ఇచ్చిన నివేదికతో ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.



వక్ఫ్‌చట్ట వ్యతిరేక నిరసనల ఫలితంగా చెలరేగిన మతపరమైన ఘర్షణలకు స్థానిక ఎమ్మెల్యే, నాయకులు కారణమని నివేదిక ప్రస్తావించింది. ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని ఎత్తిచూపింది. ఈ వ్యవహారం భాజపా చేతిలో అస్త్రంగా మారింది. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికల జరగనున్న నేపథ్యంలో తాజా ర్యాలీలో మమత ప్రభుత్వాన్ని మోదీ ఎండగట్టారు. "రాష్ట్రంలో అధికారంలో ఉన్న పార్టీ వ్యక్తులు కొన్ని ఇళ్లను గుర్తించి తగులబెడుతుంటే, పోలీసులు దానిని అడ్డుకోకుండా చూస్తూ ఉంటే.. అది ఎంతటి భయానక పరిస్థితో అర్థంచేసుకోండి. ఇక్కడి ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం లేదు. ప్రభుత్వాన్ని నడిపేది ఇలాగేనా..? బుజ్జగింపు రాజకీయాల పేరిట గూండాలకు స్వేచ్ఛనిచ్చారు. ఇక్కడ ప్రతి సమస్యకు కోర్టు జోక్యం చేసుకోవాల్సి వస్తుంది. లేకపోతే ఏదీ పరిష్కారం కాదు" అని మోదీ దుయ్యబట్టారు.

**పాక్ గడ్డపై మూడుసార్లు దాడులు..**

ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ గురించి ప్రస్తావించారు. "ఆ ఆపరేషన్ ఇంకా పూర్తికాలేదని బెంగాల్ గడ్డ మీద నిలబడి, 140 కోట్ల మంది భారతీయుల తరఫున ప్రకటిస్తున్నాను. ఏప్రిల్ 22 జరిగిన పహల్గాం ఉగ్రదాడిపై బెంగాల్‌లో కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. సిందూరం శక్తి ఏంటో మన ఆర్మీ ఉగ్రవాదులకు రుచి చూపించింది. మనం వారి ఇంట్లోకి ప్రవేశించి, మూడుసార్లు దాడులు చేశామని పాకిస్థాన్ అర్థం చేసుకోవాలి" అని అన్నారు. 2016లో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్, 2019లో జరిగిన బాలాకోట్ దాడులు, ఇప్పటి ఆపరేషన్ సిందూర్‌ను ఉద్దేశించి మోదీ పరోక్షంగా ప్రస్తావించారు.

# పాకిస్తాన్‌కు గూఢచర్యం.. ప్రభుత్వ ఉద్యోగి అరెస్ట్

ఢిల్లీ: భారత్‌లో విస్తరించిన పాకిస్తాన్ నిఘా సంస్థలకు సంబంధించిన సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటికే పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తున్న పలువురిని అరెస్ట్ చేశారు. ఇక, తాజాగా మరో ప్రభుత్వ ఉద్యోగి గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయ్యాడు. అతడి ఫోన్‌లో పాకిస్తాన్‌కు చెందిన పలు నంబర్లు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి సకూర్ ఖాన్ మగళియార్ గూఢచర్యం ఆరోపణలపై అరెస్టయ్యాడు. సకూర్ ఖాన్ స్టేట్ ఎంప్లాయ్‌మెంట్ ఆఫీస్‌లో పనిచేస్తున్నాడు. తాజాగా సకూర్ ఖాన్‌ను సీఐడీ, ఇంటెలిజెన్స్ బృందాలు అదుపులోకి తీసుకొన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ చౌద్రీ మాట్లాడుతూ.. సకూర్‌ఖాన్‌పై గత కొన్ని వారాలుగా దర్యాప్తు బృందాలు నిఘా పెట్టాయి. అతడికి పాక్ దౌత్య కార్యాలయంతో సంబంధాలపై కూడా సందేహాలున్నాయి. సకూర్ అనుమానాస్పద కార్యకలాపాల గురించి ఉన్నత స్థాయి నుంచి సమాచారం అందింది. దీంతో వాటిని ప్రశ్నించి.. నిర్ధారించుకునేందుకు అరెస్ట్ చేసినట్టు తెలిపారు. ఇక, సకూర్ ఖాన్ ఫోన్‌లో పలు పాకిస్థానీ నంబర్లు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వాటి గురించి సంతృప్తికరమైన వివరణ మాత్రం అతడి నుంచి రావడం లేదని దర్యాప్తు బృందాలు చెబుతున్నాయి. పాక్‌ను దాదాపు ఏడుసార్లు సందర్శించినట్లు అతడు అంగీకరించాడు. ఇప్పటివరకు అతడి ఫోన్‌లో ఎటువంటి మిలిటరీ సమాచారం లేదని అధికారులు వెల్లడించారు. కాకపోతే కొన్ని ఫైల్స్‌ను అతడు డిలీట్ చేసినట్లు గుర్తించారు. ఇక ఖాన్‌కు ఉన్న రెండు బ్యాంకు ఖాతాలపై దృష్టిసారించారు. ఇదిలా ఉండగా.. సకూర్ ఖాన్ స్వస్థలం పాక్ సరిహద్దుల్లోని జైసల్మేర్ జిల్లా బరోడా గ్రామంలోని మంగళియార్ ధాని. ఇతడు గత రాష్ట్ర ప్రభుత్వంలో ఓ మంత్రికి వ్యక్తిగత సహాయకుడిగా కూడా పనిచేయడం సంచలనంగా మారింది. సదరు మాజీ మంత్రిది కూడా ఇదే గ్రామం కావడం గమనార్హం. దర్యాప్తు వర్గాలు మాత్రం రాజకీయ లింక్‌లపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.

## చిరునామా కనుగొనడంలో ఇబ్బందులకు ఇక చెక్!





**న్యూఢిల్లీ :** మహానగరాల్లో కొత్తవారు ఏదైనా ఒక అడ్రస్ కనుగొనడమంటే కత్తి మీద సాము చేయడం వంటిదే. గూగుల్ మ్యాప్ సైతం కచ్చితత్వంతో మనం కోరుకున్న చిరునామాకు మనలను తీసుకెళ్లలేకపోతున్నది. కొన్నిసార్లు మనం వెళ్లదలచుకున్న ప్రదేశాన్ని సమీపంలోని బండగుర్తు (ల్యాండ్‌మార్క్) ఆధారంగా కనుగొనాల్సి వస్తుంది. ఈ సమస్యలన్నింటికీ చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం దేశంలోని ప్రతి ఇంటికి (చిరునామాకు) ఆధార్ తరహాలో ఓ ప్రత్యేకమైన డిజిటల్ గుర్తింపు నంబర్ ఇవ్వనున్నట్టు తెలిసింది. దీంతో ప్రతి భారతీయుడి నివాసానికి అధికారికమైన ఓ ప్రత్యేక గుర్తింపు నంబర్ (డిజిపిన్ నంబర్) లభించనుంది. తాను నివసిస్తున్న ప్రదేశానికి భవిష్యత్తులో ఇదే ఐడీ ప్రూఫ్‌గా మారనుంది. నివాసాలను, ప్రదేశాలను కచ్చితంగా, వేగంగా కనుగొనే లక్ష్యంగా ఈ ప్రత్యేక డిజిటల్ ఐడీ నంబర్ పంపిణీకి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టు ఓ ఆంగ్ల పత్రిక వార్తా కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతమున్న భౌతిక చిరునామాలను డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (డీపీఐ) వ్యవస్థలో అనుసంధానం చేయడానికి కేంద్రం సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం దేశంలో అడ్రస్‌ల డాటాను నిర్వహించేందుకు ఓ ప్రామాణికమైన వ్యవస్థ అందుబాటులో లేదు. దీంతో ఈ పరిస్థితిని ఆసరా చేసుకొని చాలామంది తప్పుడు అడ్రస్‌లతో మోసాలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారు. మరోవైపు ఈ చిరునామాల డాటాకు సంబంధించి దేశంలో స్పష్టమైన నియమ నిబంధనలు అమలులో లేకపోవడంతో పలు ప్రైవేటు కంపెనీలు పౌరుల వద్ద వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించి, వారి అనుమతి లేకుండానే ఇతరులతో పంచుకుంటున్నాయి. ప్రభుత్వం అమలుచేయనున్న కొత్త డిజిటల్ ఐడీలతో ఈ అక్రమాలన్నింటికీ అడ్డుకట్టవేయవచ్చని ఆ పత్రిక కథనం వివరించింది. డిజిటల్ ఐడీలతో పౌరుల వ్యక్తిగత వివరాలు వారి నియంత్రణలో ఉండిపోతాయి. ఎవరైనా ఆ వివరాలను పొందాలంటే ఇకపై సదరు వ్యక్తి అనుమతి ద్వారానే సాధ్యం కానుంది.

## కాంట్రాక్టులపై సంతకాలు చేస్తారు.. డెలివరీలు జరగవు

**ఇంటర్నెట్‌డెస్క్:** రక్షణ రంగంలోని ప్రధాన కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి కానీ.. డెలివరీలు మాత్రం మొదలుకావని వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. సీఐఐ వార్షిక సమావేశంలో ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమక్షంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు. "చాలా సార్లు కాంట్రాక్టులపై సంతకాలు జరుగుతాయి.. కానీ, సిస్టమ్స్ (ఆయుధాలు) మాత్రం ఎప్పటికీ అందవు. టైమ్‌లైన్ ప్రధాన సమస్య. సకాలంలో పూర్తయిన ఒక్క ప్రాజెక్టు కూడా నాకు గుర్తుకురావడంలేదు. మనం చేయలేని పనికి ఎందుకు వాగ్దానాలు చేయడం? తేజస్ ఎంకే1 చాలా ఆలస్యమైంది. ఇక తేజస్ ఎంకే2 ప్రొటోటైప్ కూడా అందుబాటులోకి రాలేదు. ఇక ఆమ్కా ఫైటర్‌కు సంబంధించి ఇప్పటి వరకు నమూనా విమానం కూడా రాలేదు. మన దళాలు.. పరిశ్రమ మధ్య విశ్వాసం పెరగాల్సిన అవసరం ఉంది. పారదర్శకత చాలా అవసరం. మనం ఒక్కసారి దేనికైనా కట్టుబడితే.. దానిని అందించి తీరాల్సిందే. మేకిన్ ఇండియా కోసం వాయుసేన శక్తివంచన లేకుండా కృషి చేస్తోంది. మనం ఈ రోజు సంసిద్ధంగా ఉంటేనే.. భవిష్యత్తుకు సన్నద్ధం కాగలము. రానున్న పదేళ్లలో.. మన పరిశ్రమలు ఉత్పత్తిని గణనీయంగా పెంచగలవు. కానీ, ప్రస్తుతానికి మనం త్వరగా చర్యలు తీసుకోవడం అవసరం. దళాలను శక్తిమంతం చేసుకొంటేనే యుద్ధాలు గెలుస్తాం" అని పేర్కొన్నారు.





**యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది!**

యుద్ధ రంగంలో వేగంగా మారిపోతున్న సాంకేతికతలను అందిపుచ్చుకోవాలని ఎయిర్ మార్షల్ ఏపీ సింగ్ సూచించారు. "మన నౌకాదళాధిపతి చెప్పినట్లు యుద్ధ రంగం వేగంగా మారిపోతోంది. ప్రతి రోజు సరికొత్త టెక్నాలజీలు అందుబాటులోకి వస్తున్నట్లు చూస్తున్నాం. ఆపరేషన్ సిందూర్‌తో.. మనం ఎక్కడ ఉన్నాం.. భవిష్యత్తుకు ఏం కావాలనే దానిపై స్పష్టమైన అవగాహన వచ్చింది. మనం చేయాల్సింది చాలా ఉంది. ఆమ్కా ప్రాజెక్టును ప్రైవేటు సెక్టార్ కోసం కూడా క్లియర్ చేశారు. ఇది చాలా పెద్ద నిర్ణయం. మన ప్రైవేటు రంగంపై దేశానికి ఆ స్థాయిలో విశ్వాసం ఉంది. భవిష్యత్తులో భారీ మార్పులకు ఇది బాటలు పరుస్తుంది" అని పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో కూడా వాయుసేనాధిపతి తేజస్ డెలివరీలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "తయారీ సంస్థలు ఉత్పత్తి వేగం పెంచడానికి అత్యాధునిక వ్యవస్థలపై పెట్టుబడులు పెట్టాలి. వారి మానవ వనరుల నైపుణ్యాలకు మెరుగులు దిద్దాలి. తేజస్ తొలి ఎయిర్ క్రాఫ్ట్ 2001లోనే గాల్లోకి ఎగిరింది. 2016 నుంచి ఇప్పటి వరకు తొలి 40 విమానాల డెలివరీ కూడా పూర్తికాలేదు" అని నాడు ఆయన వ్యాఖ్యానించడం సంచలనం సృష్టించింది.

## 'ఇంకా ఎక్కువే చేయగలం' పాక్‌కు రాజ్‌నాథ్ హెచ్చరిక



**న్యూఢిల్లీ:** 'చేయాలనుకుంటే మనం ఇంకా ఎక్కువే చేయగలం. అయితే ప్రపంచానికి సంయమనం అనే సందేశాన్ని అందించాలనే ఉద్దేశంతోనే వెనుకకు తగ్గాం. ఒక ఉదాహరణగా నిలిచాం' అని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మరోమారు పాకిస్తాన్‌ను హెచ్చరించారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్తాన్ రెచ్చగొట్టే చర్యలకు దిగినప్పటికీ, భారతదేశం సంయమనంలో మెలిగిందని, మన సైన్యం ప్రపంచం ఎదుట వ్యూహాత్మక సమన్వయాన్ని ప్రదర్శించాలని నిర్ణయించుకున్నదని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఈరోజు (గురువారం) న్యూఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సర్వసభ్య సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ భద్రత, స్వావలంబనలోని ద్వంద్వ లక్ష్యాలను నొక్కిచెప్పారు, భారతదేశ రక్షణ సంసిద్ధతను బలోపేతం చేయడంలో 'మేక్ ఇన్ ఇండియా' చొరవను ఆయన ప్రశంసించారు. తాము మొదట ఉగ్రవాద స్థావరాలను, ఆపై శత్రువుల సైనిక స్థావరాలను, వైమానిక స్థావరాలను ఎలా నాశనం చేశామనేది అందరూ చూశారన్నారు. మనం ఇంకా ఎక్కువ చేయగలిగినప్పటికీ సంయమనం పాటించామని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి భారతదేశం నుంచి వచ్చిన సైనిక ప్రతిస్పందన 'ఆపరేషన్ సిందూర్' ఒక కొలత కలిగిన నిర్ణయాత్మక దాడి రాజ్‌నాథ్ అన్నారు. భవిష్యత్‌లో పాక్‌తో ఎప్పుడు చర్చలు జరిగినా అవి ఉగ్రవాదం, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ గురించి మాత్రమే ఉంటాయి. పాకిస్తాన్‌తో మరే ఇతర అంశంపై చర్చ ఉండదని రాజ్‌నాథ్ ప్రకటించారు. పీఓకే ప్రజలు మన కుటుంబ సభ్యులు. భౌగోళికంగా, రాజకీయంగా మన నుండి వేరయిన మన సోదరులు, ఏదో ఒక రోజు వారు ఖచ్చితంగా భారత ప్రధాన స్రవంతిలోకి తిరిగి వస్తారని గట్టిగా నమ్ముతున్నామని రాజ్‌నాథ్ అన్నారు. దశాబ్దాలుగా విడిగా ఉంటున్నప్పటికీ, పీఓకే-భారత ప్రజల మధ్య భావోద్వేగ , సాంస్కృతిక బంధం బలంగా ఉందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.

# ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్

**ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో**
**ఆర్థిక ఉగ్రవాదులను ఏరేస్తాం: సీఎం**
**రాజకీయాల్లో లేకుండా చేస్తాం**
**ఇటుక.. ఇటుక పేర్చి రాష్ట్ర పునర్నిర్మాణం**
**వచ్చే మహానాడుకల్లా భూసమస్యలన్నీ పరిష్కారం**
**వై నాట్లు..గొడ్డలిపోట్లు మన రాజకీయం కాదు**
**పాలన ఎలా ఉండాలనేందుకు టీడీపీ కేస్ స్టడీ**
**ప్రజాతీర్పు వైసీపీకి ఇంకా అర్థం కాలేదు**
**రాష్ట్రాన్ని సమస్యల చీకట్లోకి నెట్టేసింది**
**దీపం డబ్బులు 2 విడతలుగా ఖాతాల్లో వేస్తాం**
**వచ్చేనెల 12నాటికి వాట్సాపలో 500 సేవలు**
**అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు.. నిరంతర పాలన ఉండాలి**
**రాయలసీమ అభివృద్ధికి బ్లూప్రింట్ ఉంది**
**మహానాడు ముగింపు సభలో చంద్రబాబు**

**(కడప)**

పాకిస్థాన్ ఉగ్రవాదులను ఏరిపారేసిన ఆపరేషన్ సిందూర్ స్ఫూర్తితో రాష్ట్రంలో ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్‌కు నాంది పలుకుతామని, ఆర్థిక ఉగ్రవాదులను తుడిచిపెడతామని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. "వై నాట్లు.. గొడ్డలి పోట్లు.. మన రాజకీయం కాదు. ప్రజలు ఇచ్చిన అధికారాన్ని బాధ్యతగా భావించి ప్రజాసేవ చేస్తున్నాం. ఏడాదిగా మన పాలన అదే విధంగా సాగుతోంది." అని పేర్కొన్నారు. అధికారం కోసం కాదు.. ప్రజాసేవ కోసం పుట్టిన పార్టీ టీడీపీ అని వ్యాఖ్యానించారు. "పరిపాలన ఎలా ఉండాలో, పార్టీ ఎలా ఉండాలో చెప్పేందుకు కేస్ స్టడీ టీడీపీ. పాలన ఎలా ఉండకూడదో, పార్టీని ఎలా నడపకూడదో తెలిపేందుకు కేస్ స్టడీ వైసీపీ." అని పేర్కొన్నారు. కడపలో గురువారం జరిగిన మహానాడు ముగింపు సభలో ఆయన మాట్లాడారు. ఆయన ఏమన్నారంటే..

**ఇదీ మన కార్యకర్త సత్తా..**

"కడప తెలుగుదేశం అడ్డా అని మహానాడు నిరూపించింది. నేను చాలా మహానాడులు చూశాను. ఈసారి మాత్రం కార్యకర్తలు చాలా ఉత్సాహంగా తరలివచ్చారు. ఈ మహానాడు సమయపాలనను కచ్చితంగా పాటించింది. ఎన్నికల సమయంలో నేను కడప వచ్చినప్పుడు 'ఇక్కడ మార్పు స్పష్టంగా కనిపిస్తోం'దని చెప్పా. మీరు దాన్నే నిజం చేశారు. 2024 ఎన్నికల్లో పదికి ఏడు సీట్లు గెలిచాం. 2029కి 10కి 10 గెలవాలి. సీమలో 52 సీట్లకు 45 సీట్లలో కూటమిని గెలిపించారు. ఈ ప్రజాతీర్పు మనలో బాధ్యతను పెంచింది. ఈ తీర్పు మనకు అర్థమైం ది. కానీ ఓటమి చెందిన పార్టీ మాత్రం(వైసీపీ) అర్థం చేసుకోలేదు. గత ఐదేళ్లలో టీడీపీ ఎన్నో పోరాటాలు చేసింది. హత్యలు, అవమానాలు, దాడులు.. ఇలా ఎన్నో ఎదుర్కొన్నారు మన కార్యకర్తలు. 2024 విజయం వెనుక టీడీపీ కార్యకర్త పాత్ర ఉంది. అరవై ఏళ్ల వయసులో ఓ కార్యకర్త కోడూరు నుంచి సైకిల్‌పై వచ్చాడంటే అదీ టీడీపీ కార్యకర్త సత్తా! సంపద సృష్టించడం తెలిసిన పార్టీ మనది. సంక్షేమ కార్యక్రమాలకు నాంది పలికిన నాయకుడు ఎన్టీఆర్. నా కష్టం నా కోసం కాదు.. నన్ను నమ్ముకున్న ఈ జనసంద్రం కోసం..".

**సమస్యలున్నా సంక్షేమం అమలు చేస్తున్నా...**

"దేశంలో ఏ రాష్ట్రంలోనైనా 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తున్నా రా?. ఏడాదికి రూ.33వేల కోట్లు పింఛన్ల కోసం ఖర్చు చేస్తున్నారా?. ఏపీలో కూటమి ప్రభుత్వం మాత్రమే ఇంత భారీగా ఖర్చు చేస్తోంది. మాట ఇచ్చినట్లు రూ.4వేల పింఛను ఇవ్వడమే కాకుండా 3 నెలల పింఛను ఒకేసారి ఇచ్చి మాట నిలబెట్టుకున్నాం. 16 వేల పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. మొదటి సంతకం ఈ ఫైలుమీదే పెట్టాం. దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. 4 నెలలకోసారి మీ ఖాతాల్లో డబ్బులు వేస్తాం. ఎస్సీ వర్గీకరణపై గత వైసీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తే దాన్ని అమలు చేసి సోషల్ రీయింజనీరింగ్ చేసిన పార్టీ టీడీపీ. వైసీపీ హయాంలో రోడ్లు ఎలా ఉన్నాయో మీరం తా చూశారు. మేం అధికారంలోకి రాగానే వాటన్నింటికీ మరమ్మతులు చేశాం. పేదవాళ్లు ఆకలితో ఉండకూడదని 203 అన్న క్యాంటీన్లను తిరిగి ప్రారంభించాం. పేదవాడికి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను మూసివేశాడంటే ఆ మనిషి ఎలాంటి వాడో మీరు అర్థం చేసుకోవచ్చు. అలాం టి వ్యక్తి మనకు అవసరమా?. దీంతోపాటు 21 దేవాలయాల్లో నిత్య అన్నదానాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా వాటిని అటకెక్కించింది. మనం అధికారంలోకి రాగానే 94 కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 73 పథకాలను పునరుద్ధరించాం. ఇదీ మన చిత్తశుద్ధి."

**అమరజీవి మెమోరియల్‌కు ఐదు ఎకరాలు**

"టీడీపీకి వెన్నెముక బీసీలు. వారికి నేను అండగా ఉంటా.



మనం అధికారంలోకి రాగానే వారికోసం రూ.47,456 కోట్లు కేటాయించాం. నాయీ బ్రాహ్మణులకు గౌరవవేతనాన్ని రూ.25వేలకు పెంచాం. చేనేతలపై జీఎస్టీ ఎత్తివేశాం. పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్స్‌కు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ఇస్తున్నాం. మద్యం షాపుల కేటాయింపులో గీత కార్మికులకు రిజర్వేషన్ అమలుచేశాం. 217 జీవోతో మత్స్యకారుల ఉపాధి దెబ్బతింటుండటంతో దాన్ని రద్దు చేశాం. స్వర్ణకారుల కార్పొరేషన్ ఏర్పాటు చేశాం. ఎస్సీలు, ఎస్టీలకు సోలార్ రూఫ్‌టాపలను ఉచితంగా ఏర్పా టు చేస్తాం. దీనికోసం బీసీలకు 98వేలు, ఓసీలు, ఇతరులకు రూ78 వేలు సబ్సిడీ ఇస్తాం. రైతులు కుసుమ్ కింద సోలార్ పెట్టుకుంటే ఉచితంగా ఇస్తాం. ఇలా చెప్పుకొంటూ పోతే 11 నెలల్లో కూటమిప్రభుత్వం చాలా చేసింది. ఆర్యవైశ్య ఇలవేల్పు కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినాన్ని అధికారికంగా చేస్తున్నాం. అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ఏర్పాటుకు ఐదు ఎకరాలు కేటాయిస్తాం. అక్కడ ఆయన విగ్రహం పెడతాం. గత వైసీపీ ప్రభుత్వంలో ఉద్యోగులు తీవ్ర అవమానాలు ఎదుర్కొన్నారు. కూటమి అధికారంలోకి రాగానే టీచర్లకు మేలు చేసేలా 117 జీవో రద్దు చేశాం. పోలీసులకు రూ.213 కోట్ల విలువైన సరెండర్ లీవు సొమ్ము చెల్లించాం. ఉద్యోగుల సొమ్ము రూ.7,500 కోట్లు గత ప్రభుత్వం మళ్లించగా, వాటిని తిరిగి వారికి ఇచ్చాం. అంగన్వాడీలు, ఆశాలకు 1.50 లక్షల లబ్ధి చేకూరేలా గ్రాట్యుటీ అమలు చేస్తున్నాం. అధికారంలోకి రాగా ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. వచ్చే మహానాడు నాటికి భూసమస్యలన్నీ పరిష్కరిస్తాం."

**యువతపైనే నా ఆశలన్నీ**

"యువతకు అవకాశాలు ఇస్తే అద్భుతాలు సృష్టిస్తారని బలంగా నమ్ముతాను. అందుకే 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని నిర్ణయించాం. రాష్ట్రానికి రావడానికి పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు. 'మీ రాష్ట్రంలో గత ఐదేళ్లు ఓ భూతం ఉండేది' అని అంటున్నారు. ఆ భూతాన్ని పాతి పెడతానని వారికి చెప్పాను. తిరుపతి, అనంతపురంలో ఒక్కో కేంద్రం పెట్టి ప్రతి కుటుం బం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నా. టెక్నాలజీ పెరుగుతోంది. మీకు వాట్సాపలో వచ్చే నెల 12 నాటికి 500 సేవలకు పెంచుతాం."

**4 లక్షల మందికి మహా భోజనం**
**చివరి రోజు చికెన్ బిర్యానీ.. పలుచోట్ల వంటావార్పులు**

కడపలో నిర్వహించిన మహానాడులో మూడోరోజు గురువారం 2 లక్షల మందికి పైగా భోజన వసతి కల్పించారు. చికెన్ బిర్యానీ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వాటర్ బాటిల్‌ను అం దించారు. మహానాడులో మొదటి రోజు 70 వేల మందికి, రెండోరోజు లక్ష మందికి సీమ రుచులతో భోజన వసతి కల్పించా రు. మహానాడులో అంబికా క్యాటరింగ్ ఈవెంట్ ఆర్గనైజేషన్ ద్వారా దాదాపు 4 లక్షల మందికి పసందైన వంటకాలతో భోజనాన్ని అందించారు. ఇది గాక మహానాడు సభలో పాల్గొనేందుకు దూర ప్రాంతాల నుంచి కడప వచ్చిన వారికి దారి మధ్యలో భోజన ఏర్పాట్లు చేశారు. మూడో రోజు బహిరంగ సభకు కుప్పం, తిరుపతి, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, తంబళ్లపల్లి, మదనపల్లి, పలమనేరు, రాయచోటి, రాజంపేట, కోడూరు, కర్నూలు, ఆళ్లగడ్డ, నంద్యాల, తాడిపత్రి, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున అభిమానులు తరలివచ్చారు. ఆయా ప్రాంతాల నాయకులు టెంట్లు ఏర్పాటు చేసి కార్యకర్తలకు బుధవారం ఉదయం 10 గంటల సమయానికి నాన్‌వెజ్‌తో వంటలను సిద్ధం చేసి ఉంచారు. ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఉదయం 10 గంటలకే శిబిరాలకు చేరుకుని











అక్కడే భోజనం చేశారు. అటు నుంచి మహానాడు సభకు తరలివచ్చారు. మహానాడు బహిరంగ సభ మ? ధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభమైంది. ఈ సమయంలో ప్రజలు, కార్యకర్తలు దాహంతో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు హెరిటేజ్ మజ్జిగ ప్యాకెట్లను తీసుకొచ్చి పంపిణీ చేశారు. అలాగే మూడు లారీలలో వాటర్ బాటిళ్లను తీసుకొచ్చి పంపిణీ చేశారు.

## గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా గిద్దలూరు, ఎర్రగుంట్ల

అమరావతి: రాష్ట్రంలో పలు నగర పంచాయతీలు, మున్సిపాలిటీల స్థాయిని పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగర పంచాయతీలుగా ఉన్న గిద్దలూరు, ఎర్రగుంట్లను గ్రేడ్ 2 మున్సిపాలిటీలుగా.. నరసరావుపేట, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలను గ్రేడ్ 1 మున్సిపాలిటీలుగా స్థాయి పెంచుతూ ఆదేశాలు జారీ అయ్యాయి. తక్షణమే ఈ మార్పులు అమల్లోకి వస్తాయని పేర్కొంటూ పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి సురేశ్ కుమార్ నోటిఫికేషన్లను జారీ చేశారు.

## పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెపరెపలాడుతోంది

-మొదటిపేజీ తరువాయి

పుణ్యభూమి. పౌరుషం, ఆత్మీయత, మహిళలను గౌరవించడం నేర్చుకోవాల్సిన గడ్డ ఇది. మాస్ జాతర మహానాడు అదిరిపోయింది. పౌరుషాల గడ్డపై పసుపు జెండా రెప రెపలాడుతోంది. 2024లో మాస్ విక్టరీ మనందరం చూశాం. 94 శాతం స్ట్రైక్ రేట్‌తో చరిత్రను తిరగరాశాం. ఇది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల నాటు దెబ్బ. జెండా పీకేస్తాం అన్నారు, పార్టీ లేకుండా చేస్తామన్నారు.. కానీ వారే అడ్రస్ లేకుండా పోయారు. వై నాట్ 175 అన్నారు.. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదు. మన బొమ్మలు పెట్టి బాక్సింగ్ చేశారు.. ప్రజలు ఇప్పుడు ఫుట్‌బాల్ ఆడుకునే పరిస్థితి. ఏ తప్పూ చేయని మన అధినేత చంద్రబాబును జైల్లో పెడితే.. ప్రజలు జగన్‌ను తాడేపల్లి ప్యాలెస్‌లో పెట్టి లాక్ చేశారు. మన నాయకులు ట్రెండ్ ఫాలో అవ్వరు.. ట్రెండ్ సెట్ చేస్తారు. అది సినిమా స్క్రీన్ అయినా..పొలిటికల్ స్క్రీన్ అయినా.. ఆయన ఒక లెజెండ్. ఎన్టీఆర్ అంటే మూడు అక్షరా లు కాదు..ఒక ప్రభంజనం. ఆయనే రాముడు, కృష్ణుడు, అర్జునుడు, భీముడు, కర్ణుడు"

**సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం**

" సీబీఎన్ అంటే ప్రజలందరికీ ధైర్యం. అభివృద్ధి వికేంద్రీకరణ అనేది మన అజెండా. గత ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల ప్రదేశ్‌గా మార్చింది. కొత్త పరిశ్రమలు తీసుకురాకపోగా..పక్క రాష్ట్రానికి పంపారు. ప్రమాదకర మద్యంతో 30వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. గత ప్రభుత్వం మద్యం ద్వారా రూ.వేల కోట్లు లూటీ చేసింది. రాష్ట్రాన్ని కాపాడుకునేందుకు కూటమి ఏర్పడింది. ప్రజలు కూటమిని ఆశీర్వదిస్తే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి హామీ నిలబెట్టుకుంటున్నాం" అని తన ప్రసంగంలో పేర్కొన్నారు.

## రేషన్ డీలర్లూ.. నమ్మకాన్ని నిలబెట్టండి

రాష్ట్రంలో జూన్ 1వ తేదీ నుంచి రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసర సరుకుల పంపిణీని తిరిగి ప్రారంభించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసిందని, రేషన్ డీలర్లు ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెట్టి, కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సరుకులు పంపిణీ చేయాలని ఆయన కోరారు. జూన్ 1న పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న సన్నాహాలను పరిశీలించేందుకు మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం విజయవాడలో పర్యటించారు. మధురానగర్‌లోని 218వ నంబర్ రేషన్ దుకాణంలో నిర్వహించిన ట్రయల్ రన్‌ను ఆయన స్వయంగా పరిశీలించారు. అనంతరం విజయవాడ సబ్‌కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో పౌరసరఫరాల శాఖ ఏర్పాటు చేసిన చౌకధరల దుకాణాల ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల సేవా శిబిరాన్ని పౌరసరఫరాల కమిషనర్ సౌరభ్ గౌర్‌తో కలిసి మంత్రి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విజయవాడ డివిజన్ రేషన్ డీలర్లతో మంత్రి మనోహర్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ వ్యవస్థలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అందుకే రేషన్ దుకాణాల ద్వారా సరుకుల పంపిణీని మళ్లీ చేపడుతున్నట్లు తెలిపారు. దివ్యాంగులు, 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు వారి ఇళ్ల వద్దకే రేషన్ సరుకులు అందించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. "గతంలో రేషన్ డీలర్లు కార్డుదారుల కుటుంబాలకు పెద్ద దిక్కుగా ఉండి సేవలు అందించారు. ఇప్పుడు కూడా అదే స్ఫూర్తితో, మనసుపెట్టి పనిచేసి కార్డుదారులకు గౌరవంగా సేవలు అందించాలి," అని మంత్రి సూచించారు. ప్రతినెలా 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు, ఆదివారాల్లో కూడా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచి సరుకులు పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఐదో తేదీలోపే దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటివద్దకే సరుకులు చేరేలా డీలర్లు చొరవ చూపాలని కోరారు. వాట్సాప్ గ్రూపుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం అందించడం ద్వారా కార్డుదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడవచ్చన్నారు. ఒకవేళ సాంకేతిక సమస్యలు తలెత్తినా, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా సరుకుల పంపిణీ ఆగకుండా చూడాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా రేషన్ డీలర్లు పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపునిచ్చారు. రేషన్ దుకాణాల పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, సరైన తూకంతో సరుకులు పంపిణీ చేయాలని, ధరలు, స్టాక్ వివరాల బోర్డులను స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. ఈ-పాస్, వెయింగ్ మెషీన్ల మరమ్మతుల కోసం ఏర్పాటు చేస్తున్న సర్వీస్ క్యాంపులను సద్వినియోగం చేసుకుని, సరుకుల పంపిణీకి సర్వసన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీఎస్‌వో ఎ.పాపారావు, ఏఎస్‌వోలు, పౌరసరఫరాల శాఖ డీటీలు, రేషన్ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ టీమ్‌లో అంతా యువతరమే

**కడప :** నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. తెలుగుదేశం పార్టీలో లోకేష్ కు ప్రమోషన్ ఖాయమా? వర్కింగ్ ప్రెసిడెంట్ పదవి ఇస్తారా? టిడిపిలో సీనియర్లంతా ఇప్పుడు ముక్తకంఠంతో కోరుకుంటున్నది అదే. మహానాడు వేదికగా ప్రసంగిస్తున్న నేతలంతా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదే మంచి సమయం అని చంద్రబాబుకు సూచిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి నాయకత్వ పరంగా ఎటువంటి లోటు లేదు. అపర చాణిక్యుడిగా పేరొందిన చంద్రబాబు ఉన్నారు. కానీ చంద్రబాబు వయసు 75 సంవత్సరాలు దృష్ట్యా.. నారా లోకేష్ కు పార్టీ పగ్గాలు అప్పగించాల్సిన సమయం ఇది అని సన్నిహితులు చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నారా లోకేష్ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి ఇస్తారని ప్రచారం జరుగుతోంది. అయితే లోకేష్ టీం లో ఎవరు అనేది ఇప్పుడు ప్రశ్న. చంద్రబాబు మాదిరిగానే నమ్మకస్తులైన బృందాన్ని లోకేష్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది.వాస్తవానికి టిడిపి ఆవిర్భావ సమయంలో పార్టీలో చంద్రబాబు లేరు. 1983 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన చంద్రబాబు టిడిపి అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. అక్కడకు కొద్ది రోజులకే తెలుగుదేశం పార్టీలో చేరారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో టిడిపి తరఫున చంద్రబాబు పోటీ చేయలేదు. కానీ పార్టీలో చేరిన నాటి నుంచి తనదైన ముద్ర వేసుకున్నారు. పార్టీ వ్యవహారాలను చూసుకున్నారు. అదే చంద్రబాబు రాజకీయానికి ప్లస్ గా మారింది. చంద్రబాబు టీం లోకి పూసపాటి అశోక్ గజపతిరాజు, అయ్యన్నపాత్రుడు, కళా వెంకట్రావు, కింజరాపు ఎర్రం నాయుడు, యనమల రామకృష్ణుడు, కేఈ కృష్ణమూర్తి, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నిమ్మకాయల చినరాజప్ప.. ఇలాంటి నేతలంతా చంద్రబాబు సన్నిహితులుగా ముద్రపడ్డారు. చంద్రబాబుతో పార్టీ వీరు రాజకీయంగా ఎదిగారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన ప్రతిసారి వీరికి ప్రాధాన్యత దక్కుతూనే ఉంది. మీరు కూడా చంద్రబాబు నాయకత్వాన్ని మరింత పెంచుకునేలా చేశారు.అయితే ఇప్పుడు లోకేష్ అటువంటి టీం ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉంది. మరో నాలుగు దశాబ్దాల పాటు టిడిపి ఉనికి చాటుకునేలా ప్రణాళికలు వేస్తున్నారు. అందులో భాగంగానే నారా లోకేష్ కు నాయకత్వ బాధ్యతలు అప్పగించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చింది. అయితే చంద్రబాబుకు మాదిరిగా లోకేష్ కు సైతం వలయంగా ఉండే నాయకత్వం ఇప్పుడు అవసరం. ఇప్పటికే లోకేష్ టీం పటిష్ట దిశగా ఉంది. మొన్నటి ఎన్నికల్లో ఆ టీం పనిచేసింది. ఆ టీం కు చెందిన కొంతమంది ఎన్నికల్లో పోటీ చేసి చట్టసభలకు ఎన్నికయ్యారు కూడా. అయితే చంద్రబాబు సన్నిహిత నేతల వారసులు కూడా.. లోకేష్ టీంలో ఉండడం విశేషం.వాస్తవానికి శ్రీకాకుళం నుంచి చిత్తూరు జిల్లా వరకు తెలుగుదేశం పార్టీకి పటిష్ట నాయకత్వం ఉంది. అయితే రాష్ట్రస్థాయిలో పార్టీని నడపడం, సంక్షోభాలను ఎదుర్కోవడం, చిక్కుముడులను తప్పించడం, కార్యకర్తలకు మార్గదర్శక నిలవడం, అధినేతకు నమ్మకస్తులుగా ఉండేవారే ఈ టీంలో తప్పకుండా ఉంటారు.

# బెజవాడ నుంచి లూప్ లైన్ లోకి ట్రైన్లు

**విజయవాడ :** భారతదేశంలోని అతిపెద్ద రైల్వే జంక్షన్ లలో ఒకటి. హౌరా- చెన్నై, న్యూ ఢిల్లీ -చెన్నై, విజయవాడ -నిడదవోలు (లూప్ ) వంటి కీలక మైన రైల్వే లైను ఈ స్టేషన్ గుండా వెళ్తాయి. 10 ప్లాట్ ఫామ్ లు,24 ట్రాకులు తో రద్దీగా ఉండే ఈ రైల్వే స్టేషన్ నుండి ప్రారంభమయ్యే రైళ్లన్నీ ఇతర స్టేషనులకు తరలి వెళ్ళిపోతున్నాయి. ప్రస్తుతం కేవలం 6 ఎక్స్ప్రెస్ రైళ్లు మాత్రమే విజయవాడ నుంచి (అంటే ఆరిజన్ స్టేషన్ విజయవాడ గా) నడుస్తున్నాయి. ప్రస్తుతం విజయవాడ స్టేషన్ నుంచి బయలుదేరే ఎక్స్ప్రెస్ రైళ్లు 6 మాత్రమే ఉన్నాయి. అవి 3 సిస్టర్స్ గా పిలుచుకునే

1) ట్రైన్ నెంబర్ 12713- విజయవాడ- కాచిగూడ- శాతవాహన ఎక్స్ ప్రెస్

2) ట్రైన్ నెంబర్ 12711- విజయవాడ- చెన్నై - పినాకిని ఎక్స్ ప్రెస్

3) ట్రైన్ నెంబర్ 12718- విజయవాడ- విశాఖపట్నం- రత్నాచల్ ఎక్స్ ప్రెస్

ఈ మూడు సూపర్ ఫాస్ట్ రైళ్లను త్రీ సిస్టర్స్ గా పిలుస్తారు. ఈ మూడూ ఉదయం 6 గంటల ప్రాంతంలో విజయవాడ స్టేషన్ నుండి బయలుదేరి మళ్లీ సాయంత్రానికి విజయవాడ చేరుకుంటాయి.అవి ట్రైన్ నెంబర్ 12707/12708 చెన్నై- విజయవాడ- చెన్నై జన శతాబ్ది ఎక్స్ప్రెస్. ఇది మంగళవారం మినహా మిగిలిన 6 రోజులూ ప్రయాణిస్తుంది. విజయవాడలో మధ్యాహ్నం 3:30 గంటలకు ఈ ట్రైన్ బయలుదేరుతుంది. 2) 12743/12744- గూడూరు- విజయవాడ- గూడూరు- విక్రమసింహపురి అమరావతి ఎక్స్ ప్రెస్. ఈ ట్రైన్ ప్రతిరోజు విజయవాడలో 6 గంటలకు బయలుదేరుతుంది. 3) 12796/12795 లింగంపల్లి- విజయవాడ- లింగంపల్లి ఎంప్లాయిస్ స్పెషల్. ఈరైలు ప్రతిరోజు సాయంత్రం 5:30 కి విజయవాడలో బయలుదేరి లింగంపల్లి వెళుతుంది.

ఓవరాల్ గా విజయవాడకు ప్రస్తుతం మిగిలిన ఆరు ఇంటర్సిటీ రైళ్లు ఇవి మాత్రమే. ఇంతకుముందు విజయవాడ నుంచి బయలుదేరి వెళ్లే ధర్మవరం రైళ్లను ఇప్పుడు మచిలీపట్నం నుంచి ఒకటి, నరసాపురం మరొకటి గా మార్చేశారు. అలాగే విజయవాడ హౌరా మధ్య తిరిగే హమ్ సఫర్ ఎక్స్ ప్రెస్ ను తిరుపతి కి తీసుకుపోయారు. ఉత్తరాంధ్ర ప్రజలకు అందుబాటులో ఉండే ముఖ్యమైన విజయవాడ రాయగడ ప్యాసింజర్ ను ఎక్స్ప్రెస్ గా ప్రమోట్ చేసి దానిని గుంటూరు రాయగడగా మార్చేశారు. ప్రస్తుతం విజయవాడ నుంచి చెన్నై వెళుతున్న వందేభారత్ ను కూడా నరసాపురం నుంచి నడిపేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్న ప్రచారం బలంగా వినిపిస్తోంది. అదే కనుక జరిగితే అతి ముఖ్యమైన విజయవాడ రైల్వే స్టేషన్ ఆరిజన్ స్టేషన్గా ఉండే ఆరు ఇంటర్సిటీ ఎక్స్ప్రెస్ లు కొన్ని ప్యాసింజర్ రైళ్లు మాత్రమే మిగులుతాయి.విజయవాడ స్టేషన్ కి అతి ముఖ్యమైన సమస్య స్థలం లేకపోవడం. ఎప్పుడో 1888లో కట్టిన ఈ రైల్వే స్టేషన్ కు గతంలో ఏడు ప్లాట్ ఫామ్ లు ఉండేవి. ప్రస్తుతం వన్ టౌన్ సైడు మరో మూడు ప్లాట్ ఫామ్ లు పెంచి మొత్తానికి 10 చేశారు. ప్రస్తుతం ఈ స్టేషన్ ఔాఉ 1 క్యాటగిరి లో ఉంది. అంటే కనీసం లక్ష మంది ప్రయాణికులు రోజు ఈ స్టేషన్ నుంచి రాకపోకలు సాగిస్తుంటారు.

# జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమానికి ప్రణాళిక సిద్ధం చేయండి

: జిల్లా కలెక్టర్.

చిత్తూరు,స్వర్ణ సాగరం, మే 29 జూన్ లో జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమానికి సంబంధించి అటవీ,డ్వామా,వ్యవసాయ శాఖల అధికారులు సమన్వయ చేసుకొని ప్రణాళికలను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు.గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హల్ నందు డి ఎఫ్ ఓ.భరణి,సామాజిక అటవీ శాఖ అధికారి జ్ఞాన ప్రకాష్, డ్వామా పి.డి. రవికుమార్,జిల్లా వ్యవసాయ అధికారి మురళి కృష్ణ తో కలసి 2025 జూన్,జులై నెలలో జిల్లా మొక్కల నాటే కార్యక్రమానికి సంబంధించి డ్వామా,ఏ పి డి లు, వ్యవసాయ శాఖ ఏ డి లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున పచ్చదనం పెంపొందించుటకు జిల్లాలో జూన్,జులై రెండు నెలలో జిల్లాలోని ప్రభుత్వ భూములలోను, రోడ్ల ఇరువైపులా మొక్కలు నాటడానికి అటవీ, డ్వామా,వ్యవసాయ శాఖాల అధికారులు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు.జిల్లా లో ఉన్న నర్సరీల కేంద్రాలను డి ఎఫ్ ఓ. డ్వామా పిడి, ఏ పిడీలు,జిల్లా వ్యవసాయ అధికారి,ఏ డి లు ముందుగా వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు.డ్వామా ద్వారా ఏ పిడి లు,ఫెల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు వ్యవసాయ శాఖ ద్వారా ఏడీలు ఏవోలు అగ్రికల్చర్ అసిస్టెంట్లు సమన్వయం చేసుకొని వారి పరిధిలో ఉన్న మండల, గ్రామస్థాయి లో రైతులతో మాట్లాడి వారికి అవసరమైన వివిధ రకాల మొక్కలు పంపిణీకి సంబంధించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. మండలా పరిధిలో రెండు, మూడు చోట్ల మొక్కలు పంపిణీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని,మండల స్థాయిలో మొక్కలు పంపిణీ కేంద్రాల ప్రాంతాల సమాచారాన్ని రైతులకు ముందుగానే తెలియజేయాలన్నారు.రైతులకు అవసరమైన వివిధ రకాల పండ్ల మొక్కలు పంపిణీ చేయాలన్నారు.డ్వామా,వ్యవసాయ శాఖల ద్వారా మొక్కలు పంపిణీకి అవసరం ఎంత ఉందన్న పూర్తి వివరాలను సామాజిక అటవీ శాఖ అధికారికి అందజేసిన తర్వాత వారు మొక్కలను ఇవ్వడం జరుగుతుందన్నారు.జిల్లా అటవీ శాఖ ద్వారా నిర్వహిస్తున్న నర్సరీల కేంద్రాల ఉన్న ప్రాంతాల వివరాలను డ్వామా,వ్యవసాయ శాఖల అధికారులకు తెలియజేయాలని సామాజిక అటవీ శాఖ అధికారికి చూచించారు. ఉపాధి పథకం ద్వారా ప్రభుత్వ భూముల్లో ను, రోడ్లుకు ఇరువైపులా మొక్కలు నాటడానికి అవసరమైన ఏర్పాట్లు చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో డ్వామా నుండి ఏ పిడి లు,వ్యవసాయ శాఖ నుండి ఏ డి లు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి పథకం పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

బడుగు వెంకటేశ్వర్లు

కనిగిరి స్వర్ణ సాగరం మే 29

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో పనిచేసిన కూలీలకు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హనుమంతునిపాడు మండలం సీతారాంపురం గ్రామంలో ఉపాధి కూలీల పని ప్రదేశంలో ఉపాధి కార్మికులతో సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మార్చి నెల నుండి ఉపాధి లో పనిచేసే శ్రామికులకు బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు. ఉపాధిలో పనిచేసే మైట్లకు తగిన గుర్తింపు లేదని ప్రభుత్వం నేటికైనా మేట్లను గుర్తించి వారికి అదనపు పారితోష్కం అందించాలని కోరారు. తన కుటుంబం బతకాలంటే కనీసం రోజు కూలి 600 రూపాయలు తగ్గకుండా ఇవ్వాలని ప్రతి జాబ్ కార్డు లో ఉన్నటువంటి శ్రామికునికి 200 రోజులు పని కల్పించాలని డిమాండ్ చేశారు వ్యవసాయం దివాలా తీసిందని ప్రకృతిపై ఆధారపడి వ్యవసాయం చేసే రైతులు సైతం ఉపాధి కూలీలుగా మారారని ఇలాంటి పరిస్థితుల్లో రైతు కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని అందుకోసం కేంద్ర బడ్జెట్లో 2 లక్షల కోట్లు ఉపాధి నిధులు పెంచాలని కోరారు. రాష్ట్రానికి రావలసినటువంటి పెండింగ్ బిల్లులను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా ఉన్నతాధికారులు పని ప్రదేశాలను ప్రత్యక్షంగా పరిశీలిం చాలని మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి మెట్లు కనకరాజు మాల్యాద్రి నారాయణ తిరుపతయ్య మురళి శ్యామ్ ప్రసాద్ వెంకటేశ్వర రెడ్డి తో పాటు కూలీలు పాల్గొన్నారు.




తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

# శివారు ప్రాంతాలు అభివృద్దే ముఖ్య ధ్యేయం



ముున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం మే 29

శివారు ప్రాంతాలు అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరుస్తాయని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.గురువారం కనిగిరి పట్టణంలోని శివారు ప్రాంతమైన మాచవరం,విశ్వబ్రాహ్మణ కాలనీ,కాశిరెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో విద్య వైద్యం వ్యాపారలకు ప్రజలకు మెరుగైన అవకాశాలు కల్పించుట ద్వారా అభివృద్ధి చేయటం జరుగుతుందన్నారు.రోడ్ల నీటి సరఫరా విద్యుత్తు మురికి నీటి పారుదల వంటి మౌలిక సదుపాయాలు కల్పించి ద్వారా అభివృద్ధి చేయుటము జరుగుతుందని ఆయన కొనియాడారు.మున్సిపల్ అధికారులు ప్రజల యొక్క సమస్యలు తెలుసుకొని త్వరిత గతిన పరిష్కరించే దిశగా పని చేయాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్,మేస్త్రి రత్తయ్య స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహానాడుకు హరిబాబునాయుడు ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు




ఐరాల మే 29 స్వర్ణ సాగరం

మహానాడుకు ఐరాల మండలం నుండి భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు. గురువారం ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబు నాయుడు ప్రజల శ్రేయస్సు కోసం తలపెట్టిన మహానాడు మహొూత్సవ కార్యక్రమానికి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆదేశాల మేరకు , ఐరాల మండలం మండల అధ్యక్షుడు జి. హరిబాబు నాయుడు, ఆధ్వర్యంలో ఐదు బస్సులు కు భారీగా మహానాడుకు తరలి వెళ్లారు ,ఈ కార్యక్రమంలో ఐరాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ ఎత్తున తరలి వెళ్లి మహానాడు కార్యక్రమంలో పాల్గొనడానికి ఉత్సాహంగా వెళ్లారు.

# అమ్మవారి సేవలో తిరుమల హరినాథ్



ఐరాల మే 29 స్వర్ణ సాగరం

పోలేటమ్మ అమ్మవారి జాతర లో తిరుమల హరినాథ్. ఐరాల పాలేటెమ్మ జాతరలో పాల్గొన్న ఐరాల మండలం వేదగిరి వారి పల్లి పంచాయతీ జనసేన పార్టీ వైస్ సర్పంచ్ తిరుమల హరినాథ్ పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందుకున్నారు, ఈ కార్యక్రమంలో తిరుమల చంద్రశేఖర్, గూడూరు రాజేష్, ఆర్ గౌతమ్, సదుం రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

# అమిగోస్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం.



కనిగిరి స్వర్ణ సాగరం మే 29

అమిగోస్ ఫౌండేషన్ తరుపున కనిగిరి గ్రంథాలయమునకు వైట్,గ్రీన్ చాక్ బోర్డు మరియు స్టాండ్ ను విరాళంగా అందించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ మాట్లాడుతూ వేసవి శిక్షణా తరగతులు నిర్వహణకు ఉపయోగ కరణమైన వైట్ గ్రీన్ బోర్డు భుహుకరించి నందుకు అమిగోస్ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.అనంతరం జేవీవీ జాతీయ ఉపాధ్యక్షులు గయాజ్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న అమిగోస్ ఫౌండేషన్ వారిని అభినందనలు తెలియజేస్తూ స్థానికులు కనిగిరి గ్రంథాలయ అభివృద్ధికి కావలసినటువంటి సౌకర్యాలు కల్పించాల్సిందిగా ఆయన కోరారు.గ్రంథాలయమునకు అవసరమైనటువంటి వసతులను గ్రంథపాలకుడు అహ్మద్ షరీఫ్ దాతల ద్వారా సేకరిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు. అనంతరం అమిగోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందరికీ మిఠాయిలు పంచి పెట్టారు.

ఈ కార్యక్రమంలో అమిగోస్ ఫౌండేషన్ సభ్యులు ఉప్పల నారాయణ గుప్తా,నూకతోటి అది నారాయణ, తిప్పులూరి శ్రీను, గంట ప్రతాప్ కుమార్, ఉపాధ్యాయులు బోయర్ల వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర రావు పాఠకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించిన కేంద్రం నీటి పరిశోధన బృందం



కనిగిరి స్వర్ణ సాగరం మే 29

కనిగిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ నీటితో ఇబ్బంది పెరుగుతున్న కిడ్నీ వ్యాధుల సమస్యలను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.దీనికి స్పందించిన కేంద్ర నీటి పరిశోధన సంస్థ గురువారం కనిగిరి ప్రభుత్వ వైద్యశాలను సందర్శించారు.డయాలసిస్ రోగుల సమస్యలతో పాటుఈ ప్రాంతంలోని నీటిలో ఫ్లోరైడ్ శాతం త్రాగు నీటి పథకాలు వివరాలను బృందం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బయ్య డాక్టర్ తిరుపతి రెడ్డి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జయ భారత్ హాస్పిటల్ కు ట్రెడ్మీల బహుకరణ

నెల్లూరు స్వర్ణ సాగరం మే 29




జయభారత్ హాస్పిటల్ చైర్మన్ పొన్నలూరు సీతా రామి రెడ్డి సతీమణి శ్రీమతి పొన్నలూరు జ్యోతి రెడ్డి వారితల్లితండ్రులు కీ “శే “పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీమతి భువనేశ్వరమ్మ వివాహవార్షికోత్సవ జ్ఞాపకార్థం జయభారత్ హాస్పిటల్ కు గుండె జబ్బుల నిర్ధారణ కొరకు రెండు లక్షల విలువ చేసే ట్రెడ్మిల్ మిషన్ ను భహుకరించడం జరిగినది. ఈ ట్రస్ట్ కోశాధికారి గుర్రం సుధాకర్ రోజు పూజ చేసి ప్రాంభించారు. దాతలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు. ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ లక్ష్మి శ్రీనివాస్ మాట్లాడుతూ గుండె జబ్బుల నిర్ధారణ చేయడానికి ట్రేడ్మిల్ చాలా ఉపయోగం అని తెలిపారు. దీని ద్వారా నిర్ధారణ అయినతరువాతే గుండె జబ్బు ఉందా లేదా అని తెలుస్తుందని తెలిపారు. జయ భారత్ లో టిఎంటి మిషన్ పెట్టడం వలన పేద వారికి తక్కువ ఖర్చు తో చేంచుకోవచ్చుని తెలిపారు. ఇప్పుడు జయభారత్ లో గుండె వ్యాది అనుమానం ఉన్నవారికి తక్కువ ఖర్చు తో వైద్యం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో జనరల్ మేనేజర్ గురుప్రసాద్, డిప్యూటీ మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ బదిలీల్లో ఫేక్ సర్టిఫికేట్లు

దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ల మల్లిఖార్జున

కనిగిరి స్వర్ణ సాగరం మే 29



ఉపాధ్యాయ బదిలీలల్లో లబ్దికోసం వైకల్యం లేకున్నా ఫేక్ సర్టిఫికెట్లతో వైఖల్యానికి మించిన శాతం వేయించుకుంటున్నారని దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ధూళిపాళ్ళ మల్లికార్జున తెలిపారు.దీనికోసం వైద్యులకు అధిక మొత్తంలో డబ్బులు ముట్ట చెబుతున్నారని వెల్లడించారు.దివ్యా%గులు కాని ఉపాధ్యాయుల సర్టిఫికెట్ ల పై విచారణ జరపాలని కోరారు.అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.’

# “ఆదర్శానికి ప్రతిరూపం” తండ్రి' కాకాణి'




## పాత్రికేయ సమావేశంలోవైయస్సార్సీపి నేతలకు కార్యకర్తలకు భరోసా ఇచ్చిన కుమార్తె 'పూజిత

**నెల్లూరు స్వర్ణసాగరం మే29**

తన తండ్రి ఆదర్శ్యాలకు ప్రతిరూపమని వైఎస్ఆర్సిపి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణిగోవర్ధన్ రెడ్డి కుమార్తె పూజిత పేర్కొన్నారు.సోమవారం నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో తన తండ్రిపై వచ్చిన అభియోగాలను ఖండించారు.కేసులు జైల్లో తాత్కారికమని తిరిగి నాన్న ప్రజా ఆశీస్సులతో నిర్దోషిగా బయటకు వస్తారని పేర్కొన్నారు.సర్వేపల్లి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి సంక్షేమాలను ఆమె వివరించారు.సర్వేపల్లి ప్రజల అభిమానం మరువలేనిదని కష్టకాలంలో తోడు నీడగా నిలిచిన వైఎస్ఆర్సిపి నేతలకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారుసామాజిక మాధ్యమాలలో తన తండ్రిపై వస్తున్న తప్పుడు ప్రచారాలు చేయడం పట్ల విచారంవెలిబుచ్చారుబెయిల్ పిటిషన్ కొట్టి వేయలేదని హైకోర్టులో విచారణ కొనసాగుతుందన్నారున్యాయస్థానాలపై తమకు నమ్మకం ఉందని తన తండ్రి కడిగిన ముత్యంలా తిరిగి మరింత ఉత్సాహంతో ప్రజల కోసం తన గళంవిప్పుతారని పూజిత స్పష్టం చేశారుమొత్తం మీద పూజిత ప్రస్తుత క్లిష్ట సమయంలో తండ్రికి తగ్గతనయగా నాయకులకు కార్యకర్తలకు భరోసా కల్పించడం పట్ల వైయస్సార్సీపి శ్రేణులుహర్షం వ్యక్తం చేస్తున్నారు


# కడప మహానాడు సభకు బస్సు ప్రయాణం



**నాగలాపురం -స్వర్ణ సాగరం మే 29:**

తెలుగుదేశం పార్టీ కడపలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహానాడు సభకు సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు చంద్రశేఖర్ నాయుడు ఆదేశాలతో నాగలాపురం మండలం క్లస్టర్ ఇంచార్జ్ ఎండి కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రెండు బస్సులును మహానాడు బహిరంగ సభకు కేటాయించడంతో మండలంలోని నాయకులు,కార్యకర్తలు బయలుదేరారు.

# శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానం హుండీ లెక్కింపు.



**నాగలాపురం -స్వర్ణ సాగరం,మే 29:**

నాగలాపురం మండలం సురుటపల్లి గ్రామంలో వెలసియుండు శ్రీ పల్లికొండేశ్వరస్వామి దేవస్థానమునకు సంబంధించిన హుండీల లెక్కింపు కార్యక్రమం (పరాకామణి)గురువారం దేవదాయశాఖ,తిరుపతి డివిజన్, తనఖీదారులు పి.పణిరాజశయన పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణాధికారిణి పి.లత ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు.67 రోజులకు గాను దేవస్థానం హుండీల ద్వారా రు.5,73,453,అన్నదానం హుండీ ద్వారా రు.44,102 లు మొత్తం రు. 6,17,555.00 లు ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగలాపురం పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ శివ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మునిరాజ నాయుడు ఆధ్వర్యంలోభారీగా తరలిన టిడిపి నేతలు

**స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి**



కడపలో జరుగుతున్న టిడిపి మహానాడు కార్యక్రమానికి తొట్టంబేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు రావిల్ల మునిరాజు నాయుడు ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లారు. మండలం నుంచి 15 బస్సులు, వదుల సంఖ్యలో కార్లులలో తరలి వెళ్లారు. పార్టీ అధ్యక్షుడు మునిరాజనాయుడు పసుపు జెండాను ఊపి బస్సులు ప్రారంభించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలో 130 బస్సులు 120 కార్లలో భారీ సంఖ్యలో టిడిపి నాయకులు కార్యకర్తలు మహానాడుకు తరలి వెళ్లారు.

# మూడవరోజు జీర్ణోదరణ అష్ట బంధన మహా సంప్రోక్షణ మహా కుంభాభిషేకం











**కాణిపాకం మే 29 స్వర్ణ సాగరం**

వైభవంగా మూడవ రోజు జీర్ణమి ధారణ జీర్ణోదరణ అష్ట బంధనం మహా సంప్రోక్షణ మహా సంభాభిషేకం శ్రీ స్వామి వారి దేవస్థానం నందు గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి ఆలయము పునర్నిర్మాణం పూర్తయిన సందర్భంగా శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయం జీర్ణోద్ధారణ,అష్టబంధన, మహా సంప్రోక్షణ,మహా కుంభాభిషేకం, లో భాగంగా మూడవ రోజు ఉదయం మరియు సాయంత్రం పూజలు వేదాది పారాయణములు, విమాన గోపురమునకు ఛాయా స్నపనము, కర్మాంగా స్నపనము, లఘు పూర్ణాహుతి, ఆవాహిత దేవతారాధన మరియు హెూమములు, కళాపకర్షణము, మొదలగును పూజ నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.ఓ పెంచల కిషోర్ , దాత అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు, దేవస్థానం మాజీ చైర్మన్ మోహన్ రెడ్డి, ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరులో వికసిత్ కృషి సంకల్పఅభియాన్





**అల్లూరు స్వర్ణ సాగరం మే29**

విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరువారి ఆధ్వర్యం లో అల్లూరు మండల వ్యవసాయ ప్రాంగణం లో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు ఖరీఫ్ సీజన్ కు అనువైన పంట యొక్క సూచనలను శాస్త్రవేత్తలు అలాగే వ్యవసాయ అధికారులు రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ లోకేష్ బాబు,విస్తరణ విభాగ శాస్త్రవేత్త రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి సేవలను రైతులకు విస్తృతంగా వివరించడం జరిగింది.అలాగే యువతను వ్యవసాయం వైపు ఆకర్షించడానికి ఆర్య ప్రాజెక్ట్ ఎంతగానో దోహదపడింది అని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించడం లో ఆర్య ప్రాజెక్ట్ చాలా ఉపయోగపడింది అని తెలిపారు.అలాగే రైతులకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అనేక పథకాలు గురించి వివరించారు. అలాగే సహాయ వ్యవసాయ సంచాలకులు మారుతి దేవి మాట్లాడుతూ రైతులు ఎరువులను శాస్త్రవేత్తల సూచనల మేరకు వాడుకోవాల్సిందిగా సూచించారు. అలాగే రైతులు డి ఎ పి ఎరువును దుక్కిలో నే వాడుకోవాల్సిందిగా సూచించారు. అలాగే పోషకలోపలకు నివారణ కొరకు తగిన సూచనలను అందించారు.నెల్లూరు జిల్లా ఇఫ్కో మేనేజర్ లక్ష్మీ నారాయణ నానో యూరియా మరియు నానో %ణ్యా% అలాగే సాగరిక వాడకం వలన రైతులు ఎరువుల మీద పెడుతున్న ఖర్చు కాస్త తగ్గించుకుని అధిక దిగుబడులను సాధించవచ్చు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కావలి వ్యవసాయ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సి హెచ్ నాగరాజు రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి చేపట్టిన సంక్షేమ పథకాల గురించి క్లుప్తంగా వివరించారు. అలాగే వ్యవసాయ అధికారులు గీత కుమారి మరియు వెంకటేశ్వర్లు రైతులకు ఖరీఫ్ సీజన్ లో వరి పంటలో రకాల ఎంపిక ,కలుపు యాజమాన్యం ,ఎరువుల యాజమాన్యం ,చీడపెడ నివారణ గురించి క్లుప్తంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో వి ఏ ఏ లు మరియు రైతులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ ఆధ్వర్యంలో పారిశుధ్యం



**వెంకటాచలం స్వర్ణ సాగరంమే29**

లిగత ఐదేళ్ల వైసిపి పాలనలో గ్రామాలలో పంచాయతీ కాలువలను నిర్మించారు కానీ ఆ కాలవల్లో నీళ్లు వెళ్ళే దానికి అవకాశం లేకుండా నిర్మాణం చేయడంతో ఆ పంచాయతీ కాలువల్లో మురుగునీరు తో పాటు చెత్తాచెదారం ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయి దోమలు ప్రబలి అంటూ రోగాలు వచ్చే దానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి గ్రామపంచాయతీ పాలకులు గత వైసిపి పాలకులే ఉండడం కారణంగా కూటమి ప్రభుత్వం కోట్ల రూపాయల నిధులు తీసుకుని వచ్చి పంచాయతీలకు అందిస్తున్న పూర్తిస్థాయిలో పారిశుధ్యం లోపం

పంచాయతీలలో కనీసం వారానికి ఒక్కరోజైనా మురుగు కాలవలు క్లీన్ చేయలేదు చెత్తను తొలగించ లేదు దీనివలన సర్వేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్లాస్టిక్ కవర్లు వ్యర్థాలతో నిండిపోయి జనా వాసాల మధ్య ఈ చెత్త దర్శనమిస్తుంది ఈ మార్గం గుండా వెళ్లేటు వంటి పంచాయతీ పాలకులు చూసి చూడనట్టుగా నమ్మకం నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారంటే వీళ్ళు మనుషుల లేదంటే జంతువుల వారం లోపల అంగన్వాడి స్కూల్ దగ్గర ఉండే చెత్త సర్వేపల్లి సినిమా హాల్ ముందుండే చెత్త క్లీన్ చేయించి గ్రామంలో మురుగు కాలవలని క్లీన్ చేపించాలి అలా చేయించని పక్షంలో వీళ్ళ అందరి మీద పూర్తిస్థాయిలో చర్యలు తీసుకొని పంచాయతీని శాసిస్తున్నటువంటి వైసిపి పంచాయతీ అధికారికి చెక్ పవర్ లేకుండా కూడా చేపిస్తామని తెలియజేస్తున్నాం సర్వేపల్లి పంచాయతీలో అనేక కంపెనీలు ఉన్నాయి లక్షల రూపాయలు దండుకొని వీళ్ళ గానుగలు నింపుకుంటా గ్రామపంచాయతీని కనీసం అభివృద్ధి కూడా చేసేన పరిస్థితులు లేకుండా ఉన్న ఈ దౌర్భాగ్యులకు త్వరలోనే ముగింపు జరుగుతుంది కూటమి ప్రభుత్వం ఏ ఒక్కరిని వదిలిపెట్టే ప్రసక్తే ఉండదని చెప్పి తెలియజేస్తున్నాం

ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్ సందూరి, శ్రీహరి, మణి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్, మస్తాన్, ఎలికం గిరీష్, చిన్న, చల్లా చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు

# ఆత్మరక్షణకు కరాటే ఒక ఆయుధం....

**కనిగిరి స్వర్ణ సాగరం మే 29**



కనిగిరి పట్టణంలోని వనిత శిక్షణ కేంద్రం నందు మహిళలకు చదువుకునే విద్యార్థులకు కరాటే ఆత్మరక్షణకు ఉపయోగపడుతుందని కరాటే మాస్టర్ సుప్రియ తెలిపారు. సంస్థ డైరెక్టర్ బి సుమ మాట్లాడుతూ చెడుని ఎదుర్కొనేందుకు గుండె ధైర్యంతో బ్రతికేందుకు కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న ఆకృత్యాలకు తనను తాను రక్షించుకునే విధంగా ఆడపిల్లలు తయారు కావాలనే లక్ష్యంతో కరాటేని నేర్చుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల్ని ధైర్యవంతులుగా దృఢంగా తయారు చేసుకునేందుకు కరాటే ను ప్రోత్సహించాలన్నారు.

# మానసిక, శారీరకాభివృద్ధికి యోగా అత్యవసరం





స్వర్ణ సాగరం-ఏర్పేడు మే 29

మానసిక, శారీరకారోగ్యానికి యోగా అత్యవసరమని ఏర్పేడు మండల విద్యాశాఖాధికారి2 ఏ. దయాకర రావు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ఏర్పేడు నందు జరిగిన యోగాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గౌరవ కలెక్టర్ గారు మరియు జిల్లావిద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని తెలియజేశారు. యోగాను ప్రతి ఒక్కరూ నిత్యం సాధన చేయాలని తద్వారా చక్కటి మానసిక, శారీరకారోగ్యాన్ని పొందవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాయామోపాధ్యాయులు శివకుమార్, వాణి, నచ్చనేరి పంచాయితీ కార్యదర్శి వెంకట ముని, సచివాలయ సిబ్బంది, సిఆర్పీలు మునీశ్వర్, వెంకటముని పాల్గొన్నారు.

## మామిడి ధరల గురించి రైతులకు అవగాహన సదస్సు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 29

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని కె.జి.సత్రం వద్ద ఉన్న మామిడి రైతులతో పంట ధరలు గురించి అవగాహన కార్యక్రమంను మండల ఉద్యానవన అధికారి సాగరిక క్షేత్ర స్థాయిలో నిర్వహించారు.మామిడి పంటలు ఉన్న తోపు వద్దకు వెళ్లి రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మామిడి ధరలు పంట కోయటంలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి తెలుపుతూ ఒకేసారి మామిడి కాయలు పంట కోయకుండా దప దపాలుగా పెద్ద పెద్ద కాయలను కోయడం వలన గిట్టుబాటు అధిక ధరలు పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు.కావున మండలంలోని మామిడి రైతులు ముందుగా కాపుకు వచ్చిన మామిడి కాయలను కోయాలని పండు ఈగలు పడకుండా సబ్సిడీపై బుట్టలు ఇస్తున్నామని ఈ అవకాశాన్ని మండలం లోని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో హార్టికల్చర్ అసిస్టెంట్ ఎగువమూర్తి,మామిడి రైతులు పాల్గొన్నారు

## మహానాడుకు తరలి వెళ్లిన రాగిమానుపెంట వెలుతురుచేను టిడిపి నాయకులు



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 29

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలపరిధిలోని రాగి మానుపెంట మరియు వెలుతురు చేను పంచాయతీల నుండి భారీ గా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు కడప మహానాడుకు బయలుదేరి వెళ్లి వచ్చినారు ఈ సందర్భంగా మాజీ సింగల్ విండో చైర్మన్ నాగరాజు నాయుడు యూనిట్ ఇంచార్జ్ బాలకృష్ణ నాయుడు మాట్లాడుతూ కడప మహానాడు ను విజయవంతం చేసిన టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ రమేష్ బాబు,బిఎల్ కండిగా టీడీపీ యువ నాయకుడు సుధాకర్ నాయుడు, వెలుతురు చేను రవి, జనసేన నాయకుడు వెంకటేష్,ఎక్స్ ఎంపిటిసి మునిరత్నం,తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పీఎం శ్రీ పథకం పాఠశాలకు వరం



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

కాసాగార్డెన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల పీఎంశ్రీ (ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా)పథకానికి ఎన్నికయ్యింది, పీఎం శ్రీ పథకం పాఠశాలకు వరమని ప్రధానోపాధ్యాయురాలు మాధవి లత అన్నారు ,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల గురుకుల పాఠశాల 1984లో నిర్మింపబడిందని ,పచ్చని ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠశాల ఉంటుందని,దాదాపు640మంది విద్యార్థినీలు చదువుకుంటున్నారని అన్నారు,విద్యార్థులకు మంచి సత్ప్రవర్తనతో కూడిన విద్యను అందిస్తున్నామని అన్నారు,పాఠశాలలోని పలు అంశాలను కేంద్ర ప్రభుత్వం పరిగణలో తీసుకొని పాఠశాలను పియం శ్రీ పథకానికి ఎన్నుకోబడిందని ఆమె తెలియజేశారు,పీఎంశ్రీ పథకానికి పాఠశాలను సెలెక్ట్ చేసినందుకు కేంద్ర ప్రభుత్వనికి,ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. పీఎం శ్రీ పథకంతో పాఠశాల మరింత అభివృద్ధి చెంది,విద్యార్థులకు ఉన్నత విద్యలతో పాటు మంచి వసతులు వస్తాయని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

## సమైక్యతా ర్యాలీని జయప్రదం చేయండి

స్వర్ణ సాగరం -శ్రీకాళహస్తి



దేశ సమగ్రతను కాపాడుకునేందుకు ఈ నెల 31వ తేదీన వామపక్ష పార్టీలు, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ, ప్రజా సంఘాలు చేపట్టనున్న సమైక్యతా ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో గురువారం వావపక్ష పార్టీలు, క్రిస్టియన్, ముస్లిం మైనార్టీ, ప్రజా సంఘాలు నాయకుల ఆధ్వర్యంలో సమైక్యతా ర్యాలీ కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఉగ్రవాదం నశించాలి.. మతోన్మాదాన్ని పారదోలాలి.. దేశ సమగ్రతను కాపాడుకోవాలి అన్న నినాదంతో పట్టణ నాలుగు మాడ వీధుల్లో భారీ ర్యాలీ ఉంటుందని పుల్లయ్య తెలిపారు. సమైక్యవాదులంతా ఈ ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. పాస్టర్ సుందర్రాజు, పాస్టర్ ఆంబ్రోస్, లాల్ బాషా, మీర్జావలి, అన్వర్ బాషా, సిపిఎం శ్రీకాళహస్తి ప్రాంతీయ కార్యదర్శి గంధం మణి, పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలకు అక్షరాస్యత పై అవగాహన సదస్సు






బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 29

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో గురువారం డ్వాక్రా మహిళలకు ఆర్థిక అక్షరాస్యత గురించి అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఖాతా తెరవడం,ఖాతా నామినేషన్, సామాజిక భద్రతా పథకాలు అయినటువంటి ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన,అటల్ పెన్షన్ యోజన,డిజిటల్ చెల్లింపులు,సైబర్ క్రైమ్ వంటి వాటి గురించి మహిళలకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్బిఐ ఎఫ్ ఐ అధికారి రోహిత్ అగర్వాల్,చిత్తూరు డివిజనల్ ఎల్ బి ఎం హరీష్, చిత్తూరు రీజనల్ మేనేజర్ జి.విష్ణుచరన్,బంగారుపాళ్యం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు మేనేజర్ వై.యోగేంద్ర కుమార్,ఎఫ్ ఎల్ సి నుండి నాగరాజు,యుగంధర్, వెలుగు ఎపిఎం రవి,సిసి లు ప్రభావతి,సుధాకర్,హైమ,సంఘమిత్ర గులాబ్ జాన్,మహిళలు పాల్గొన్నారు.

## టిడిపి అందరినీ ఆదరిస్తుంది





పెళ్ళకూరు స్వర్ణసాగరం మే 29.

రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాల అందరిని తెలుగుదేశం పార్టీ ఆదరిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య వెల్లడించారు. కడపలో జరిగిన తెలుగుదేశం మహానాడు చివర రోజున భారీగా జనం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చేందుకు ఆనాడు దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం అమలు చేశారని వివరించారు. ఆ మహానేత జయంతి సందర్భంగా ప్రతి ఏటా మహానాడు జరుపుకోవడం చాలా సంతోషమన్నారు. రైతుల సంక్షేమం కోసం తెలుగు గంగా కాలువను నిర్మించి సాగునీరు త్రాగునీరు పుష్కలంగా సరఫరా చేసిన గొప్ప ప్రదాత రామారావు అని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంచి అనుభవంతో రాష్ట్రానికి సుపరిపాలన అందించడం అందరి అదృష్టంగా భావించారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులంతా రాబోయే ఎన్నికల్లో టిడిపి విజయానికి నాంది అని పేర్కొన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు సత్యం రాజు, మల్లికార్జున్ రెడ్డి, రాము తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి



సెంట్రల్ జీఎస్ టికమిషనర్ ఉషా కిరణ్ రాయ్

నెల్లూరు స్వర్ణసాగరం మే 29

విద్యార్థులు బాగాచదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సెంట్రల్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ ఉషా కిరణ్ రాయ్ అన్నారు గురువారం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ రీడింగ్ రూమ్ లో జరిగిన విద్యార్థుల ప్రతిభా పురస్కారాల అవార్డుల కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చదువుకు కులము మతము ధనిక పేద లేదని. ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయిలో ఎదిగేందుకు చదువు ఎంతగానో తోడ్పడుతుందన్నారు శాస్త్రవేత్తలగా డాక్టర్లుగా ఇంజనీర్లుగా ఏ పదవి పొందాలన్నా చదువు ముఖ్యమని ఆమె అన్నారు. చిన్నతనం నుండి విద్యార్థులు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడవాలని ఆమె సూచించారు. అలా చేస్తే ఉన్నత స్థాయి ఎదగగలరని ఆమె అన్నారు. పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఇంటర్ పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకున్న వారిని సత్కరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ అబ్దుల్ హమీద్, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు గడ్డం హనుక్, రెవరెండ్ డేవిడ్ దయాసాగర్,APUWJ రాష్ట్ర కార్యదర్శి జయప్రకాష్,సురేంద్ర బాబు, బర్నబాస్,క్రాంతి,జోసెఫ్,PWA అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రమేష్, ఉపాధ్యక్షులు కె ఎస్ రాజు,ప్రధాన కార్యదర్శి జాషువా,ఆర్గనైజింగ్ సునీల్,సహాయ కార్యదర్శి సుధీర్ బాబు విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలు ధ్వంసం

### పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి రూరల్ మండలం కలవగుంట పంచాయతీలోని కోట హరిజనవాడలో 30 సంవత్సరాలుగా ఉన్న అంకమ్మ గుడికి సంబంధించిన కరెంట్ ఫోల్ ను స్థానికంగా ఉన్నటువంటి గ్రామస్తులు కొందరు ఈనెల 22వ తేదీన గురువారం మధ్యాహ్నం సుమారు 3 గంటల సమయంలో విద్యుత్ సరఫరా అవుతున్న విద్యుత్తును నిలిపివేసి కరెంటు అధికారులు ప్రమేయం లేకుండా దౌర్జన్యంగా అక్కడ ఉన్న కరెంట్ పోల్ ను సమిటి, గొడ్డలితో ధ్వంసం చేసి కరెంట్ ఫోల్ ను నేల మట్టం చేశారు.అక్కడ ఉన్న గ్రామస్తులు అయ్యా ఇది దేవుడు గుడికి వచ్చే విద్యుత్తు లైను దీనిని ఎందుకు ఈ విధంగా చేస్తున్నారని ప్రశ్నించగా వాళ్ళని బెదిరించారు. మా గ్రామ దేవతకు కరెంటు అందించరా అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయమై విద్యుత్ శాఖ అధికారి అయిన లైన్మెన్, ఏఈ కు తెలియజేయగా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు విద్యుత్ స్తంభాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుని గ్రామదేతైన అంకమ్మ గుడికి విద్యుత్ సరఫరా అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు

# యోగాంధ్ర శిక్షణ ప్రారంభం



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

ప్రభుత్వం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జూన్ 21న విశాఖ వేదికగా ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు, ఈ నేపథ్యంలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో బాబు అగ్రహారం ప్రభుత్వ పాఠశాల లో యోగంధ్ర విజయవంతం చేయడానికి ఇంటర్నేషనల్ యోగ టీచర్ సుజాత సచివాలయ సిబ్బందికి యోగాసనాలపై అవగాహన, శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు, శిక్షణా తరగతులలో సచివాలయ సిబ్బంది పురపాలక సంఘ సిబ్బంది మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొని శిక్షణ పొందుతున్నారు,జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడానికి, మాస ఉత్సవాలను నిర్వహించడానికి శిక్షణ పొందుతున్నారు,యోగ టీచర్ సుజాత మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న యోగంధ్ర మాసోత్సవాలులో భాగంగా అధికారులకు యోగపై శిక్షణ ఇవ్వడానికి పురపాలక సంఘం కమిషనర్ ఆహ్వానించారానీ, యోగ టీచర్ గా అధికారులకు శిక్షణ ఇస్తున్నానని, యోగ ఎంతగానో ఇష్టమని, యోగ వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు, యోగాను దేశవ్యాప్తంగా కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మరియు సీఎం చంద్రబాబు నాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రజా ప్రతినిధులు పిలుపునిచ్చారు.

# రేణిగుంట నుండి మహానాడుకు కదిలిన బస్సులు



బస్సులను జెండా ఊపి ప్రారంభించిన పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా

రేణిగుంట స్వర్ణ సాగరం మే 29

రేణిగుంట పట్టణ ఎన్టీఆర్ విగ్రహం కూడలి నుండి తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు, కడపలో జరుగునున్న మహానాడు కార్యక్రమానికి బస్సులలో బయలుదేరారు. రేణిగుంట తెలుగుదేశం నాయకులు పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా తెలుగుదేశం జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రేణిగుంట పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రతిబింబిస్తూ టీడీపీ ఏర్పడిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే ఎన్టీఆర్ అధికారంలోకి రావటం చారిత్రక విశేషమన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, టీడీపీ జాతీయ కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్‌లు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తూ తిరుగులేని శక్తిగా పార్టీని మార్చారన్నారు. రాష్ట్రాభివృద్ధికి చంద్రబాబు ఎంతో శ్రమిస్తున్నారని అన్నారు. జై తెలుగుదేశం అంటూ నినాదాలు చేస్తూ కడపకు బయలుదేరి వెళ్లారు

# తాసిల్దార్ ను కలిసిన భవన నిర్మాణ కార్మిక రంగ అధ్యక్షుడు తొండ కోటేశ్వరరావు మరియు సూర్య రిపోర్టర్ చందు

వరదయ్య పాలెం స్వర్ణ సాగరం మే 29





వరదయ్యపాలెం. మండలంలోని నూతన తాసిల్దారిగా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ రెడ్డి గారిని బుధవారం వరదయ్యపాలెం తాసిల్దార్ కార్యాలయం నందు వరదయ్యపాలెం మండలం భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు తొండ కోటేశ్వరరావు మరియు ఆయన కుమారుడు తొండ చందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగినది ఈ కార్యక్రమంలో కోటీశ్వరరావు మాట్లాడుతూ మండలంలో అనేక రకాలైన భూ సమస్యలు ఉన్నాయని గతంలో ఉన్న తాసిల్దార్ పేదల పట్ల నిర్లక్ష్యం వహించారని ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని కాబట్టి తమరు ప్రజలు మీ దగ్గర తీసుకొచ్చిన సమస్యను వెంటనే పరిష్కరించాలని పంచాయతీలలో స్మశానవాటికలు లేకుండా గ్రామస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అలాగే భవన నిర్మాణ కార్మికులకు ఇంతవరకు ఎలాంటి ఇంటి స్థలాలు గాని బిల్లు గాని మంజూరు చేయలేదని రోజువారి కూలీతో జీవనం సాగిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు సొంత స్థలం మంజూరు చేసి ఆ స్థలములో ఇంటి నిర్మాణం కొరకు ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని ఎందుకంటే ఇంటి అద్దెలు కట్టుకోలేక కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇళ్ల స్థలాల సమస్యను తాసిల్దార్ సుధీర్ రెడ్డికి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా తాసిల్దార్ సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో సమస్యలు పక్కనపెట్టి ప్రస్తుతం ఉన్న భూ సమస్యలను వీఆర్వోల దగ్గర వివరాలు సేకరించి అప్పటికప్పుడే సమస్యను పరిష్కరించి మండలంలో భూ సమస్యలు లేకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగినది.

# కడపలో వెల్లువెత్తిన పసుపు చైతన్యం







బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, శాసనసభ్యులు

స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి నుంచి మహానాడుకు వేలాదిగా తరలివచ్చిన టిడిపి కార్యకర్తలు నాయకులకు పబ్బాపురంలో సాదరంగా స్వాగతం పలికి వారితో కలిసి మహానాడులో పాల్గొన్నారు.

దేవుని గడపగా చెప్పుకునే కడప నగర శివార్లలో తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడును చారిత్రాత్మకం చేసే దిశగా మూడవ రోజు లక్షలాదిమంది హాజరయ్యి భారీ బహిరంగ సభ నవ చైతన్యంతో శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి భారీ సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు తటస్థులు తరలివెళ్ళారని శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తెలిపారు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు పిలుపునిచ్చిన నాటి నుండి నేటి వరకు తెలుగుదేశం పార్టీ తరపున నిర్వహించే ఏ కార్యక్రమానికైనా తెలుగుదేశం పార్టీ అభిమానులు లక్షలాదిగా తరలివచ్చి ప్రభంజనంలా కోటిత్తుతున్నారని గుర్తు చేసుకుంటూ, అలాగే శ్రీకాళహస్తి నియోజకవర్గం నుండి కూడా వేలాది మంది తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో పాల్గొనడం రిగిందన్నారు. మూడు రోజుల పాటు నిర్వహి స్తున్న మహానాడు 2025 లో మూడవ రోజు నిర్వహించే భారీ బహిరంగ సభలో పాల్గొని, తెలుగుదేశం పార్టీ అధినేత సందేశం వినడం కోసం శ్రీకాళహస్తి నియోజ కవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నాయకత్వంలో ఈరోజు వేకువజామున ఆరు గంటల కల్లా సుమారు 120 బస్సులలో, 150 కార్లలో అందుబాటులో ఉన్న ఇతర రవాణా మార్గాలలో కూడా సుమారు పదివేల పైచిలుకు తెలుగుతల్లి ముద్దు బిడ్డలు తరలి వెళ్ళడం చారిత్రాత్మకం అని సుధీర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశమునకు హాజరైన తలపా దామోదరం రెడ్డి



స్వర్ణ సాగరం- శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఆఫీసు న? లో జరిగినటువంటి జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశమునకు శ్రీ కాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి హాజరైన తలపా దామోదరం రెడ్డి.

కాంగ్రెస్ పార్టీ సంస్థాగతంగా బలపడటానికి అనుసరించాల్సినటువంటి కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడంలో భాగంగా తిరుపతి కాంగ్రెస్ పార్టీ ఆఫీసు లో జిల్లా కార్యవర్గం, నియోజకవర్గ సమన్వయకర్తలు మండల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులకు సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేయడం జరిగినది.డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ...ఎంతో ఘన చరిత్ర కలిగినటువంటి పార్టీ మన కాంగ్రెస్ పార్టీ అని, పేదలు బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలియజేశారు.తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతామని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతం దిశగా అనుబంధ కమిటీలను పూర్తి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దొడ్డా రెడ్డి రాంభూపాల్ రెడ్డి, తమటం వెంకట నరసింహులు, చిట్టిబాబు, వెంకటా చలపతి, కలిందర్, దాసరి రత్నం, రాహుల్, సురేందర్ రెడ్డి, దేవదానం, తదితరులు పాల్గొన్నారు

# విజిలెన్స్ తనిఖీలు





స్వర్ణ సాగరం-శ్రీకాళహస్తి

తొట్టంబేడు తహశీల్దారు కార్యాలయంలో గురువారం తిరుపతి విజిలెన్స్ విభాగం అధికారులు తనిఖీలు చేపట్టారు. 2021లో ఏసీబీకి చిక్కిన అప్పటి తొట్టంబేడు తహశీల్దార్ పరమేశ్వర స్వామి కేసు విషయమై తాము తనిఖీలకు వచ్చినట్లు విజిలెన్స్ అధికారులు తెలిపారు. తమకు అవసరమైన ఫైళ్లను తీసుకెళుతున్నట్లు చెప్పారు. అదేవిధంగా అదే ఏడాది ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన కంప్యూటర్ ఆపరేటర్ దుర్గాప్రసాద్ మృతిపై కూడా తాము సిబ్బందిని విచారించినట్లు వివరించారు. ఈ తనిఖీల్లో విజిలెన్స్ డీఎస్పీ మల్లికార్జున్, సీఐ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం





వరదయ్యపాలెం స్వర్ణ సాగరం మే 29

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్ర సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మన సంస్కృతి కళా సంస్థ బృందంతో వీధి నాటకం ద్వారా హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమం వరదయ్యపాలెం ఆర్టిసి బస్టాండ్ లో వీధి నాటకం డ్రామా ద్వారా హెచ్ఐవి ఎలా వస్తుంది? ఎలా వ్యాపించదు? హెచ్ఐవి ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి,హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగ సమాజంలో కలిసి జీవించాలి. హెచ్ఐవి ఎయిడ్స్ సంబంధం గురించి సుఖ వ్యాధుల గురించి ప్రజల్లో మన సంస్కృతి కళా సంస్థ, రెడ్డిప్ప బృందం వారు చక్కగా అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టెప్స్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ , స్టెప్స్ సిబ్బంది ఔట్రిచ్ వర్కర్ రోజా, ఏఎన్ఎం మౌనిక పాల్గొనడం జరిగింది.

# అమరావతి లాడ్జిలో వివాహేతర ప్రేమజంట ఆత్మహత్య.

నాయుడుపేట,స్వర్ణ సాగరం మే 29.



నాయుడుపేట పట్టణంలోని బస్టాండ్ దగ్గర ఉన్న అమరావతి లాడ్జిలో వివాహేతర సంబంధం కలిగి ఉన్న ప్రేమజంట ఆత్మహత్య చేసుకున్నట్లు నేటి గురువారం సాయంత్రం పోలీసుల ద్వారా సమాచారం అందింది. దొరవారిసత్రం మండలం కుప్పారెడ్డి గ్రామానికి చెందిన మణి,శిరీష లుగా పోలీసులు గుర్తించారు.పోలీసుల సమాచారం మేరకు మణి అనే వ్యక్తికి వేరే అమ్మాయితో వివాహము అయ్యింది,రైల్వే ఉద్యోగం కూడా చేస్తున్నాడు.మృతురాలు శిరీష కూడా వివాహం అయిన కూడా తన భర్తకు దూరంగా ఉంటున్నట్లు సమాచారం.అయితే భర్తకు దూరంగా ఒంటరిగా ఉన్న శిరీష వేరే వివాహం అయిన మణితో ప్రేమ వ్యవహారం కొనసాగిస్తూ ఉంది. ఈ విషయం ఇలా ఉంటే వీరిద్దరి మధ్య ఏమి జరిగిందో తెలియదు కానీ గురువారం మధ్యాహ్నం అమరావతి లాడ్జిలో రూము తీసుకున్న వీరిద్దరూ ఆత్మహత్య చేసుకున్నారు. మణి తన వెంట తెచ్చుకున్న పదునైన చాకుతో గొంతు కోసుకుని రక్తపు మడుగులో పడి చనిపోయి ఉండగా,శిరీష మాత్రం తన చున్నీతో లాడ్జి గదిలోని ఫ్యాన్ కు ఉరివేసుకుని చనిపోయి ఉంది. ఇద్దరి మృత దేహాలు ఒకే గదిలో ఉండటం గమనార్హం.సాయంత్రం పోలీసులు వొచ్చి మృతుల బంధువులకు సమాచారం ఇచ్చి మృత దేహాలను పంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది.మృతి చెందిన వారి పూర్తి వివరాలు తెలియాల్సి వుంది అని పోలీసులు చెప్పుకొచ్చారు.

# రెవెన్యూ సిబ్బందిపై జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదును అందించిన ఏఎస్ఎస్

స్వర్ణసాగరం,సూళ్లూరుపేట మే 29 :

సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ ఆఫీసుకు విచ్చేసిన జాయింట్ కలెక్టర్ కు సూళ్లూరుపేట అంబేద్కర్ సేవాసమితి తాసిల్దార్ మరియు వీఆర్వో తిరుమలేష్ పై శాఖా పరమైన చర్యలు చేపట్టాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందించారు.తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం సూళ్లూరు గ్రామంలో సర్వే నెంబర్ 93/1 లో 1965 నుండి నివాసం ఉంటున్న సూళ్లూరు గ్రామ ప్రజలకు పొజిషన్ సర్టిఫికెట్లు విఆర్ఓ తిరుమలేష్ ను కోరగా అతడు నిరాకరిస్తున్నాడని తాసిల్దార్ కు పలుమార్లు విన్నవించుకున్న తమగోడును రెవెన్యూ సిబ్బందికి వెలగకున,మా కాళ్లు అరిగేలా తాసిల్దార్ ఆఫీస్ చుట్టూ తిరిగిన మేము దళిత కులాలకు చెందిన వారమని మాకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని,వీఆర్వో మాత్రం డబ్బులు ఇచ్చిన వాళ్లకే పొజిషన్ సర్టిఫికెట్లు మంజూరు చేపిస్తున్నారని,జాయింట్ కలెక్టర్ వద్ద తమగోడు వెళ్లబుచ్చుకున్నారు.ఎన్ని ప్రభుత్వాలు మారిన మా బతుకులు మాత్రం మారడం లేదని,పేద బడుగు వర్గాలకు చెందిన మమ్మల్ని చిన్న చూపు చూస్తున్నారని,తమరైన మా యందు దయవుంచి పొజిషన్ సర్టిఫికెట్లు ఇప్పించగలరని జాయింట్ కలెక్టర్ కు విన్నవించుకున్నారు.సూళ్లూరు గ్రామంలో గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న మాకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇచ్చేందుకు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేయాల్సి వస్తుందని సూళ్లూరు గ్రామ స్తులు జాయింట్ కలెక్టర్ కు విన్నవించు కున్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దీని విషయమై త్వరలో ఆర్డీవోతో చర్చించి తగు న్యాయం చేస్తానని తెలియజేశారు పై కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి అధ్యక్షులు పిట్ల చిన్న,అంబేద్కర్ యూత్ లీడర్ కిషోర్ వి.సి.కె పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మల్చి చెంగయ్య,కళాకారుల మండల అధ్యక్షులు పూనమల్లి మునెయ్య,హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు మారి ముత్తు రాంబాబు,ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సుధాకర్,పిట్ల కుమార్,తదితరులు పాల్గొన్నారు.



# అన్యాక్రాంతమైన భూములను పేదలకు పంచాలి

## మండల ఎనిమిదో మహాసభలో తీర్మానం

కనిగిరి స్వర్ణ సాగరం మే 29



అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని భూమి లేని పేదలకు భూములను పంచాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తీర్మానం చేయడం జరిగినది.గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో విలేకల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.బుధవారం ఏరువారిపల్లి శాఖలో జరిగిన కనిగిరి మండల 8వ మహాసభలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. కమ్యూనిస్టు పార్టీ గత మూడు సంవత్సరాల కాలంలో చేసిన పోరాటాలు ఉద్యమాలను చర్చించుకుని రానున్న మూడు సంవత్సరాల పాటు పార్టీ నిర్వహించవలసిన పోరాటాలు కర్తవ్యాలను తీర్మానం చేయడం జరిగినది. మహాసభ నూతన మండల సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.27 మందితో మండల సమితి 11 మందితో కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగినది.కార్యవర్గ సభ్యులుగా వై రవీంద్రబాబు, సయ్యద్ యాసిన్, జిపి రామారావు, గుజ్జుల బాలిరెడ్డి పందిటి మోహన్, షేక్ గులాం హుస్సేన్, సయ్యద్ ఖాదర్ మస్తాన్, పుట్టా సుబ్బారావు, అలాగే కార్యవర్గ ఆహ్వానితులుగా సిహెచ్ పవన్ కళ్యాణ్, బృంగి సుబ్రహ్మణ్యం, జయంపు పవిత్ర లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.కనిగిరి మండల సిపిఐ కార్యదర్శిగా జిపి రామారావు, సహాయ కార్యదర్శిగా షేక్ గులాం హుస్సేన్ లను మండల కార్యవర్గం ఎన్నుకోవడం జరిగినది.కనిగిరి పట్టణం లో నీటి తీవ్రత తగ్గించ డానికి పట్టణంలో ఉన్న పెద్ద చెరువు నాగుల చెరువులను సమ్మర్ స్టోరేజీలుగా ఏర్పాటు చేయాలని దీనితో పట్టణంలో గ్రౌండ్ వాటర్ పెరగడంతో పాటు నీటి సమస్య కొంతమేరకు తీరుతుందని పట్టణంలో ఇంటింటికి నీటి కులాయి సౌకర్యం కల్పించాలని మండల సమితి ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగినది.పేదలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి నివేది స్థలాలు కల్పించి ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని రాష్ట్రవ్యాప్త ఉద్యమంలో భాగంగా కనిగిరిలో ఉద్యమాన్ని ఉధృతం చేయాలని మహాసభ తీర్మానం చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో వై.రవీంద్రబాబు,సయ్యద్ యాసిన్,జిపి రామారావు,గుజ్జుల బాలిరెడ్డి పందిటి మోహన్, షేక్ గులాం హుస్సేన్, సయ్యద్ ఖాదర్ మస్తాన్, పుట్టా సుబ్బారావు, సిహెచ్ పవన్ కళ్యాణ్, బృంగి సుబ్రహ్మణ్యం, జయంపు పవిత్ర, ఏఐటియుసి నాయకులు కాసిం పీరా, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మాచపల్లి పూర్ణచంద్ర రాజు పాల్గొన్నారు.

# టీడీపీ మహానాడుకు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి ఆధ్వర్యంలో బయలుదేరిన గంగవరం నాయకులు..

## తెలుగు జాతి ఆత్మగౌరవం మహానాడు...

## జొన్నవాడ మాజీ ట్రస్టీ శింగా రెడ్డి. లక్ష్మీనరసారెడ్డి...

కోవూరు, స్వర్ణ సాగరం, మే 29::

తెలుగుదేశం పార్టీ మహానాడుకు హాజరయ్యేందుకు గంగవరం టిడిపి నాయకులు, కార్యకర్తలు బయలుదేరారు. పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు, జొన్నవాడ మాజీ ట్రస్టీ, టిడిపి నాయకులు శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షతన ఈ బృందం మహానాడుకు పయనమైంది. ఈ సందర్భంగా శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మహానాడు ప్రాముఖ్యతను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ బాబుల నాయకత్వాన్ని కీర్తిస్తూ ఒక అద్భుతమైన ప్రసంగం చేశారు.

శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి మాట్లాడుతూ...... "మహానాడుకు బయలుదేరుతున్న మనందరికీ హృదయపూర్వక స్వాగతం! తెలుగుదేశం పార్టీకి మహానాడు ఒక పండుగ. ఇది కేవలం ఒక సమావేశం కాదు, ఇది పార్టీ కార్యకర్తల ఉత్సాహాన్ని, తెలుగు ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే ఒక మహాసంగమం. మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టి, అకుంఠిత దీక్షతోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో దూసుకుపోతోంది. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రం పెట్టుబడులకు గమ్యస్థానంగా మారింది, సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయి. ఆయన దార్శనికత, పరిపాలనా దక్షత అద్భుతం.""మన యువనేత నారా లోకేష్ బాబు గురించి ఎంత చెప్పినా తక్కువే. యువతకు స్ఫూర్తిగా, పార్టీ భవిష్యత్తుకు ఆశాకిరణంగా లోకేష్ బాబు నిలుస్తున్నారు. ఆయన యువతకు, మహిళలకు అందిస్తున్న ప్రోత్సాహం, డిజిటల్ రంగంలో ఆయన కృషి అభినందనీయం. ఆయన ప్రజా సమస్యలను అర్థం చేసుకుని, వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుంది అనడంలో సందేహం లేదు."



"మహానాడు వేదికగా పార్టీ భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తాం. రాబోయే రోజుల్లో ప్రజలకు మరింత చేరువయ్యేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు మనం మరింత కష్టపడాలి. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో, లోకేష్ బాబు గారి సహకారంతో మనం పార్టీని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్దాం.

జై తెలుగుదేశం! జై జై చంద్రబాబు! జై లోకేష్!"

ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కావేరి ప్రభాకర్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధ్యక్షుడు మాణిక్యాల మురళి, గంగవరం గ్రామ ఉపాధ్యక్షుడు దామర్ల రమేష్, టిడిపి నాయకులు పసుమర్తి నాగరాజ్, ముదివర్తన నరహరితో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మహానాడులో పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

# కడప మహానాడు కు తండోప తండాలు గా తరళి వెళ్లిన టిడిపి నేతలు.

## సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో జనసమీకరణ.

## టిడిపి పట్టణ అధ్యక్షుడు 786 రఫీ ఆధ్వర్యంలో భారీగా బయలుదేరిన బస్సులు.కార్లు.

నాయుడుపేట.

సూళ్లూరుపేట నియోజకవర్గం నాయుడుపేట నుండి తండోప తండోలు గా కడప మహానాడు కు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ నెల విజయశ్రీ. మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం. సూచనలు, సలహాలు, తో ఆయన ఆధ్వర్యం లో జన సమీకరణ తో పాటు భారీగా ,కార్యకర్తలు సైతం హాజరు కావడం విశేషం.పార్టీ ప్రతిష్టాత్మకంగా కడపలో నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ పండుగ మహానాడు కార్యక్రమంలో బాగంగా జరిగే బహిరంగ సభలో పాల్గొనడం కోసం, సూళ్లూరుపేట శాసనసభ్యురాలు డాక్టర్ నెలల విజయశ్రీ ఆదేశాల ప్రకారం, నియోజకవర్గ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం ఆదేశాల ప్రకారం, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ ఆధ్వర్యంలో నాయుడుపేట ఓజిలి, పెళ్లకూరు మండల గ్రామాల నుండి బయలుదేరిన పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు.పైకార్యక్రమంలో మండల నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నుండి కడప నందు జరిగే మహానాడు బహిరంగ సభకు.శాసన సభ్యురాలు డాక్టర్ నెల విజయశ్రీ ఆదేశాల మేరకు786 రఫీ ఆధ్వర్యంలో మహానాడు కార్యక్రమంకు బయిలుధేరిన నాయుడుపేట పట్టణం మున్సిపాలిటీ కి చెందిన పార్టీ కుటుంభ సభ్యులు. సులూరుపేట నియోజకవర్గం నాయుడుపేట మండలం కడప నందు జరిగే మహానాడు బహిరంగ సభకు,శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు. మహానాడు బహిరంగ సభ కార్యక్రమంకు ఉడతా వారి పాలెం గ్రామం నుండి బయలుదేరిన పార్టీ కుటుంబ సభ్యులు కడప నందు జరిగే మహానాడు బహిరంగ సభకు.శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు.మహానాడు బహిరంగ సభ అనేక గ్రామాల నుండి బయలుదేరిన పార్టీ కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ 786.రఫీ, మాజీ జడ్పిటిసి సభ్యులు పేరంశెట్టి శ్రీరాం ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు గున్నం మధుసూదన్ రెడ్డి, డాక్టర్ దారా అంకయ్య, నెలవల రాజేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనారిటీ నాయకుడు షేక్ నసీం. మాజీ కౌన్సిలర్ షేక్ ఖాదర్ బాషా. టిడిపి యువ నేత పొట్లపూడి రాజేష్.అవధానం సుధీర్, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



## జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్.

డోర్నకల్ మండలం దుబ్బ తండ గ్రామానికి చెందిన జర్నలిస్ట్ అజ్మీర సక్రాం/లక్ష్మా 60,000/ రూ సిఎంఆర్ఎఫ్ చెక్కును జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేతుల మీదగా పంపిణీ చేశారు,వారు మాట్లాడుతూ ఈ పథకం ద్వారా ఎంతో మంది పేద కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని, ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ , ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పగిడిపాల వెంకన్న, డీజే శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు పగడాల మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులకు కిలివేటి ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



. నాయుడుపేట.

నాయుడుపేట పట్టణ సమీపంలోని కె.ఎం.ఆర్ ఫంక్షన్ హాల్ లో గురువారం జరిగిన ఉపాధ్యాయులు పేర్నాటి రామకృష్ణ కుమారుని వివాహ మహోత్సవం సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్థానిక నాయకులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య వెంట వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,వైసిపి నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవ రెడ్డి,నాయుడుపేట ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి,వైసిపి ఓజిలి మండల అధ్యక్షులు పాదర్తి హరినాధ రెడ్డి, కడప రిమ్స్ ఆర్ ఎం ఓ డాక్టర్ ఎం పెంచలయ్య,నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్లు షేక్ షబ్బీర్,పాలేటి నాగార్జున, దువ్వూరు నారాయణ రెడ్డి,వైసిపి నాయకులు నెల్లూరు వంశీకృష్ణ, ముత్యాల రెడ్డి,శేఖర్,మీజూర్ వంశీ తదితరులు ఉన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను కలిసిన పెళ్కాకూరు మండల టిడిపి నాయకులు



ప్రతినిధిపెళ్లకూరు

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం. కడపలో జరుగుతున్న మహానాడు కార్యక్రమంలో భాగంగా టిడిపి పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన, పెళ్లకూరు మండలం టిడిపి సీనియర్ నాయకులు మాజీ స్వర్ణముఖి ఆయకట్టి చైర్మన్ పేరం రమేష్ నాయుడు, తిరుపతి జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి రెడ్డి.

# ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషి

## సీఎం ఆదేశాల మేరకు ప్రభుత్వ లక్ష్యాలను సాధించండి

## అధికారులతో శాసనసభ్యులు కృష్ణప్రసాదు సమీక్ష

విజయవాడ రూరల్, 29 మే 2025

మైలవరం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై స్థానిక శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ గౌరవ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రజల జీవన ప్రమాణాలు పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల ఫలాలను అర్హులైన వారికి వర్తింప చేయాలన్నారు. ప్రజల్లో కొనుగోలు శక్తి పెంచే విధంగా వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంచుకుని ఉపాధి కల్పనకు వివిధ అంశాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నట్లు వెల్లడించారు. శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించాలన్నారు. తద్వారా వారికి ఉపాధి లభిస్తుందన్నారు.మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ గ్రామాలలో అభివృద్ధి పనుల ప్రగతిపై వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకు వివిధ శాఖల నుంచి మంజూరు అయిన నిధులు, చేపట్టిన అభివృద్ధి పనులు, ఇంకా చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది చురుగ్గా ఉండి ప్రజలకు విశేష సేవలు అందించాలని ఆదేశించారు. ప్రభుత్వ సిబ్బంది అందించే సేవల్లో జాప్యం జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలతో జవాబుదారీతనంగా వ్యవహరించి, ప్రభుత్వ లక్ష్యాల మేరకు విస్తృతంగా సేవలు అందించాలన్నారు. ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. వివిధ మండలాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# నార్త్ అబ్బాయి, సౌత్ అమ్మాయి ప్రేమ..

## ఇంట్రెస్టింగ్‌గా జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి' టీజర్

బాలీవుడ్ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా కలిసి నటించిన రొమాంటిక్ కామెడీ చిత్రం 'పరమ్ సుందరి' ఫస్ట్ లుక్ టీజర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. దినేష్ విజన్ నిర్మిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ చిత్రాన్ని తుషార్ జలోటా ('దాస్వీ' ఫేమ్) దర్శకత్వం వహించారు. ఈ చిత్రం నార్త్ ఇండియాకు చెందిన 'పరం' (సిద్ధార్థ్ మల్హోత్రా), సౌత్ ఇండియాకు చెందిన 'సుందరి' (జాన్వీ కపూర్) మధ్య ప్రేమకథగా సాగనుంది. వీరిద్దరి మధ్య సాంస్కృతిక భేదాలు, హాస్యభరితమైన సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. ఈ చిత్రంలో రాజీవ్ ఖండేల్వాల్, ఆకాష్ దహియా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'పరమ్ సుందరి' చిత్రం జూలై 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది. ఈ టీజర్‌లో కేరళలోని అందమైన బ్యాక్‌వాటర్స్, హౌస్‌బోట్‌ల నేపథ్యం అద్భుతంగా ఉంది. సిద్ధార్థ్, జాన్వీ ఒక బైక్‌పై రొమాన్స్ చేస్తూ కనిపించారు. బ్యాక్‌గ్రౌండ్‌లో సోను నిగమ్ ఆలపించిన మధురమైన పాట హైలైట్‌గా నిలిచింది.



# 20 నిమిషాల పాత్రకి 20కోట్లట..

## పదేళ్ల క్రితం హీరో పాత్రకి అదే పారితోషికం

సినిమా రంగం ఎవరిని ఎప్పుడు నెత్తికి ఎక్కించుకుంటుందో ఎవరిని నేలకేసి కొడుతుందో అంచనా వేయడం అంత సులభం కాదు. అందుకు నిదర్శనంగా మన తెలుగు హీరోను చెప్పొచ్చు. వయసులో ఉన్నప్పుడు ఉరకలేసే ఉత్సాహంతో ఫైట్లూ, డ్యాన్సులూ వేసినా సమకాలికులైన హీరోలపై సాధించలేకపోయిన పైచేయిని..సక్సెస్‌నూ వృద్ధాప్యంలో సాధిస్తూ ఆశ్చర్యపరుస్తున్నాడు బాలకృష్ణ. ఇటవలి కాలంలో సీనియర్ నటుల్లో బాలకృష్ణ అందుకుంటున్న విజయాలు మరెవ్వరికీ సాధ్యం కావడం లేదనేది వాస్తవం. నిజానికి యుక్తవయసులో ఉండగా కూడా బాలయ్య ఇంత సందడి చేయలేదని చెప్పొచ్చు. వయసులో ఉండగా చేయలేకపోయిన యాడ్స్‌లో కూడా ఆయన ఇప్పుడు సత్తా చాటుతుండడం దీనికో నిదర్శనం. ఈ నేపథ్యంలో తాజాగా సినీరంగంలో హల్‌చల్ చేస్తున్న ఒక వార్త మరోసారి బాలకృష్ణ సరికొత్త స్టామినాను చాటి చెబుతోంది. అదేమిటంటే జైలర్ 2 సినిమాలో అతిథి పాత్రలో బాలకృష్ణ కనిపించబోతున్నాడని, అందుకు గాను అత్యధిక పారితోషికం అందుకుంటున్నారని.. కేవలం 20 నిమిషాల నిడివి ఉండే పాత్ర కోసం బాలకృష్ణ ఏకంగా రూ.20కోట్లకు పైనే రెమ్యునరేషన్ ఇవ్వడానికి జైలర్2 నిర్మాతలు ఓకే అన్నారని తెలుస్తోంది. ఈ సమాచారం ఒక్కసారిగా టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీగా మారింది. ఒకప్పుడు అంటే దాదాపుగా ఒక పదేళ్ల క్రితం డిక్టేటర్ వంటి సినిమాల్లో నటించే సమయంలో బాలకృష్ణ మొత్తం సినిమాకి తీసుకున్న రెమ్యునరేషన్ కూడా దాదాపుగా అంతే ఉంటుందని సినిమా వర్గాలు చెబుతున్నాయి. ఒక సినిమా మొత్తం కనిపించే హీరోగా పదేళ్ల క్రితం తీసుకున్న పారితోషికాన్ని ఇప్పుడు కేవలం 20 నిమిషాల పాత్ర కోసం తీసుకుంటూ బాలకృష్ణ కొత్త రికార్డ్ సాధించారని చెప్పొచ్చు. మొదటి నుంచీ నిర్మాతలకు అందుబాటులో ఉండే హీరోగా బాలకృష్ణకు పేరుంది. జయాపజయాలతో సంబంధం లేకుండా పారితోషికం రూపంలో నిర్మాతల నెత్తిన భారం మోపే వాడు కాదని అందుకే ఎన్ని ఫ్లాపులొచ్చినా బాలకృష్ణ చేతిలో సినిమాలు లేని పరిస్థితి ఎప్పుడూ లేదని అంటుంటారు. అంతెందుకు ఆయన రెమ్యునరేషన్ అమాంతం పెరిగిన ఈ పదేళ్లలో చూసుకున్నా... బాలకృష్ణ కెరీర్‌లో విజయాలకన్నా అపజయాలే ఎక్కువ.



# నెక్స్ట్ లెవల్‌లో అజిత్‌కుమార్ ఏకే 64

కోలీవుడ్ స్టార్ యాక్టర్ అజిత్‌కుమార్ కు సంబంధించి ఎప్పుడూ ఏదో ఒక అప్‌డేట్ నెట్టింట వైరల్ అవుతూ ఉంటుందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ నటిస్తున్న కొత్త ప్రాజెక్టు ఏకే 64 తాజాగా ఈ మూవీపై ఓ ఆసక్తికర వార్త తెరపైకి వచ్చి అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ టాప్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుందని తెలిసిందే. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించబోతున్న ఈ మూవీకి మ్యూజిక్ సెన్సేషన్ జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. తాజా వార్తల ప్రకారం ఏకే 64 ఈ ఏడాది అక్టోబర్‌లో సెట్స్‌పైకి వెళ్లనుంది. 2026 వేసవిలో విడుదల కానుంది. కాగా ఈ సినిమాను అధిక్ రవిచంద్రన్ మరో లెవల్‌కు తీసుకెళ్లేలా తెరకెక్కించబోతున్నాడట. ఈ చిత్రంలో పాపులర్ అందాల భామలు పూజా హెగ్డే, నయనతారను ఫీ మేల్ లీడ్ రోల్ కోసం తీసుకునే విషయాన్ని మేకర్స్ పరిశీలిస్తున్నట్టు ఇండస్ట్రీ సర్కిల్ క్రేజీ టాక్. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై ఈ సారి అజిత్‌కుమార్ ఎలా కనిపించబోతున్నాడని సస్పెన్స్ నెలకొంది. గుడ్ బ్యాడ్ అగ్లీ, విదాముయార్చి సినిమాల తర్వాత అజిత్‌కుమార్ నుంచి రాబోతున్న ప్రాజెక్ట్ కావడంతో ఏకే 64పై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# విడుదల తేదీ ప్రకటించిన రవితేజ 'మాస్ జాతర'

మాస్ మహారాజా రవితేజ ఇటీవల కాలంలో సరైన విజయం కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. 'ధమాకా' తర్వాత ఆయనకు పెద్ద హిట్ దక్కలేదు. గతేడాది విడుదలైన ఈగల్, మిస్టర్ బచ్చన్ చిత్రాలు ఆశించిన విజయాన్ని సాధించలేకపోయాయి. ఈ నేపథ్యంలో, రవితేజ ఎలాగైనా హిట్ కొట్టాలనే కసితో ఉన్నారు. ఈ క్రమంలోనే ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమాకు భాను భోగవరపు దర్శకత్వం వహిస్తున్నారు. రవితేజ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. వీరిద్దరూ గతంలో 'ధమాకా'తో ప్రేక్షకులను విశేషంగా అలరించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మనదే ఇదంతా' అనే ట్యాగ్ లైన్‌తో వస్తున్న ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని మేకర్స్ తాజాగా ప్రకటించారు. ఈ సినిమాను వినాయక చవితి కానుకగా.. ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను పంచుకుంది. ఈ సినిమాలో రవితేజ క్లాసిక్ పాటలలో ఒకటైన ఇడియట్ సినిమాలోని చూపులతో గుచ్చి గుచ్చి చంపకే పాటను ఇందులో రీమిక్స్ చేస్తున్నట్లు సమాచారం. ఇక టైటిల్‌కు తగినట్లుగానే మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని చిత్రబృందం వెల్లడించింది. ఈ చిత్రానికి భీమ్స్ సిసిరోలియో సంగీతాన్నందిస్తున్నారు.



# తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రకటించిన గద్దర్ ఫిల్మ్ అవార్డులపై అల్లు అర్జున్ స్పందించారు. పుష్ప 2 చిత్రానికి ఉత్తమ నటుడిగా తనను ఎంపిక చేయడం గౌరవంగా ఉందన్నారు. ఈ గౌరవాన్ని కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు సుకుమార్, నిర్మాతలతో పాటు పుష్ప టీమ్ మొత్తానికి ఈ ఘనత దక్కుతుందని చెప్పారు. ఈ అవార్డును తన అభిమానులకు అంకితం చేస్తున్నట్లు అల్లు అర్జున్ ప్రకటించారు. అలాగే జూనియర్ ఎన్టీఆర్ కూడా గద్దర్ అవార్డులపై స్పందించారు. సినిమా వాళ్లకు తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది నుంచి అవార్డులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. దేవర చిత్రానికి గాను ఉత్తమ కొరియోగ్రాఫర్‌గా అవార్డు గెలుచుకున్న గణేష్‌తో పాటు విజేతలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, 2024 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను గురువారం ప్రకటించింది. మొత్తం 11 కేటగిరీల్లో వీటిని వెల్లడించారు. 2024కు సంబంధించి అన్ని కేటగిరీల్లోనూ అవార్డుల వివరాలను గురువారం జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ వెల్లడించారు. బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ విభాగంలో మూడు చిత్రాలకు అవార్డులు ప్రకటించారు. అందులో మొదటి చిత్రం కల్కి , రెండో చిత్రంగా పొట్టేల్, మూడో చిత్రంగా లక్కీ భాస్కర్ ఎంపికైంది. ఇక ఉత్తమ నటుడిగా అల్లు అర్జున్(పుష్ప 2), ఉత్తమ నటిగా నివేధా థామస్ ( 35 చిన్న కథ కాదు) అవార్డుకు ఎంపికయ్యారు. జూన్ 14న ఈ అవార్డులను అందిస్తారు.